


తెలంగాణను కించపరిచేలా నేను మాట్లాడలేదు.

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య   సంచలన దినపత్రిక



సభలో మాట్లాడే అవకాశం రాహుల్‌కి ఇవ్వలేదు: ఎంపీ మల్లు


ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్  సంపుటి : 04  సంచిక : 16  ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య  పేజిలు : 08  గురువారం 12-03-2026  సెల్ : 9440912389, 9490315559  వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


### పాడి ఉత్పత్తులు ఇతర

# రాష్ట్రాల్లో విక్రయించవచ్చు

### అది ఫేక్ ప్రచారం... వాటిని నమ్మొద్దు

- ★దేవాలయాల విధ్వంసంపై వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తోందన్న మంత్రి లోకేశ్
- ★కసాపురం ఆలయ పునర్నిర్మాణ వీడియోలతో తప్పుడు ని ప్రచారం చేస్తున్నారని ఫైర్
- ★ఆగమ సలహాదారుల ప్రకారమే పాత ఆలయాన్ని తొలగించామని వెల్లడి
- ★వైసీపీ పేటియం బ్యాచ్ మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరిక



పాడి ఉత్పత్తులను ఇతర రాష్ట్రాల్లోనూ విక్రయించుకోవచ్చని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మిగతా 2లో

### నిరుపయోగంగా పర్యాటక శాఖ బస్సులను ఉంచొద్దు



- ఆయా రాష్ట్రాల విధానాల అధ్యయనం
- టూరిజం బస్సుల వివరాలపై మంత్రి ఫైర్
- రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే మేటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.

రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే మేటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. హిమాయత్ నగర్ లోని మిగతా 2లో

### ఏపీ పర్యాటక రంగంలో సరికొత్త శకం..

# ఏఐ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

### అద్భుతమైన డిజిటల్ పర్యాటక అనుభూతులు

- ●యువతకు ఉపాధి ని - 'క్రియేటర్ ఎకానమీ'కి ఊతం
- ●గ్లోబల్ లీడర్‌గా ఆంధ్రప్రదేశ్..ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ వారసత్వం
- ●సాంస్కృతిక పర్యాటకానికి సరికొత్త రూపు..ఏరోస్ ఇన్నోవేషన్‌తో 'కల్చరల్ ఏఐ' భాగస్వామ్యం
- ●ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా నిలపడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్న మంత్రి కందుల దుర్గేష్




ప్రపంచంలోనే మొట్టమొదటి 'లార్జ్ కల్చరల్ మోడల్స్' ఎకోసిస్టమ్ ఏర్పాటుపై ముంబయి లో జరుగుతున్న 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పోలో రెండో రోజు మిగతా 2లో

### నా పార్టీకి నేనేంటో తెలుసు..

## అన్నీ అబద్ధపు ప్రచారాలే



- ❄తిరుమల పరకామణి చోరీ కేసుపై బీజేపీ అధికార ప్రతినిధి భాను ప్రకాశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.
- ❄టీటీడీపై జరుగుతున్న ఆరోపణలు, హుండీ కానుకలపై కుట్రలను ఆయన తీవ్రంగా ఖండించారు.
- ❄పరకామణిలో 2025 జనవరిలో జరిగిన చోరీ చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగిని అప్పుడే అరెస్టు చేసి, కేసులు నమోదు చేసి, బంగారం రికవరీ కూడా చేశారని భాను ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు.

తిరుమల పరకామణి చోరీ కేసుపై బీజేపీ అధికార ప్రతినిధి భాను ప్రకాశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ..టీటీడీపై జరుగుతున్న ఆరోపణలు, మిగతా 2లో

### రైతులు, లబ్ధిదారులకు ప్రభుత్వం

# ఉగాది కానుకలు

### విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు

### పారిశ్రామికాభివృద్ధి - ఇన్నోవేషన్

- ●ప్రభుత్వం పని చేసేది బిలియనీర్ల కోసం కాదు
- ●అధికారులు, ప్రభుత్వం, ప్రజల మధ్య స్పష్టత సమన్వయం లేకుంటే అనుకున్న ఫలితాలు రావని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.
- ●సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
- ●ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 20 నెలల కాలంలో సమష్టి కృషితో ఒక నూతన రాజకీయ, పాలనా సంస్కృతికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.
- ●అభివృద్ధి-సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. మార్చి 13న అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేస్తామని తెలిపారు.
- ●అమరావతి చెట్లు, పూలతో రమణీయంగా ఉందన్న ముఖ్యమంత్రి
- ●పాలనలో సాంకేతికతను మరింత తీసుకువచ్చేలా కార్యాచరణ ఉండాలన్న ముఖ్యమంత్రి
- ●ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం పని చేస్తుందన్న చంద్రబాబునాయుడు



మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. సెప్టెంబర్‌లో ప్రాజెక్టులు పూర్తి చేసి యాక్షన్ టేకెన్ రిపోర్టు అందరిముందు పెడతాం

మన ప్రభుత్వం పనిచేసేది బిలియనీర్లు, ట్రిలియనీర్ల కోసం కాదనే విషయం అందరూ గుర్తుంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి ప్రాంతంలో రోడ్లకు ఇరువైపులా చెట్లు, పూలతో రహదారులు అత్యంత రమణీయంగా ఉన్నాయని, ఇతర ప్రాంతాల్లో కూడా అందంగా మార్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిగతా 2లో

### వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్‌పై చీటింగ్ కేసు: చర్చి ట్రస్ట్ పేరుతో రూ. 25 లక్షల మోసం



- ⌘చర్చి ట్రస్ట్ రెన్యువల్ కోసం రూ. 25 లక్షలు తీసుకున్న నందిగం సురేశ్
- ⌘డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే బెదిరించారంటూ ట్రస్ట్ సభ్యుడి ఫిర్యాదు
- ⌘కేసు నమోదు చేసిన విజయవాడ, సూర్యారావుపేట పోలీసులు

వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ మరోసారి చట్టపరమైన చిక్కుల్లో చిక్కుకున్నారు. చర్చి ట్రస్ట్ పునరుద్ధరణ పేరుతో భారీ మొత్తంలో డబ్బు తీసుకుని మోసం చేశారనే ఆరోపణలపై విజయవాడలోని సూర్యారావుపేట పోలీసులు ఆయనపై చీటింగ్ కేసు నమోదు చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.కేసు వివరాల్లోకి వెళితే, కాకినాడకు మిగతా 2లో

### నియామకంలో తన ప్రమేయం ఉండాల్సిందె



- ●ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా మొజ్తబా ఖమేనీ నియామకం
- ●ఈ నిర్ణయంపై తీవ్రంగా స్పందించిన డొనాల్డ్ ట్రంప్
- ●"అతను ప్రశాంతంగా జీవించలేడు" అంటూ ఘాటు హెచ్చరిక

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా ఎంపికైన మొజ్తబా ఖమేనీని లక్ష్యంగా చేసుకుని అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

### ఇరాన్‌పై అమెరికా యుద్ధంతో ప్రయోజనం పొందుతున్న దేశం రష్యా




- ●పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ప్రపంచంలో ఇంధన ధరలు భారీగా పెరుగుతున్నాయన్న అధ్యక్షుడు
- ●ఈ యుద్ధం వల్ల గెలిచిన వారెవరైనా ఉన్నారా అంటే అది రష్యా మాత్రమేనని వ్యాఖ్య
- ●బ్రస్సెల్స్‌లో ఈయూ రాయబారుల సమావేశంలో ఈయూ అధ్యక్షుడు

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం వల్ల ప్రయోజనం పొందుతున్న ఏకైక దేశం రష్యా అని యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా అన్నారు. పశ్చిమాసియా మిగతా 2లో

### గల్ఫ్ ఫ్యూచర్ డిసైడ్ చేసేది మీరు కాదు.. మేమే: ఇరాన్



●యుద్ధానికి సంబంధించి ఇరాన్ ఎక్కడా తగ్గడం లేదు. ఇరాన్ ప్రధానమైన నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌లతో పాటు కీలకమైన స్థావరాలను నాశనం చేశామని, యుద్ధం ముగింపు ఒక్కటే మిగిలి ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒకవైపు ప్రకటనలపై ప్రకటనలు చేస్తుంటే.. ఇరాన్ మాత్రం అందుకు ధీటుగా బదులిస్తోంది.

యుద్ధానికి సంబంధించి ఇరాన్ ఎక్కడా తగ్గడం లేదు. ఇరాన్ ప్రధానమైన నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌లతో పాటు కీలకమైన స్థావరాలను నాశనం చేశామని, మిగతా 2లో

### ఏపీ ప్రజలు ఆందోళన చెందొద్దు...

## మన వద్ద గ్యాస్ కొరత లేదు



- ❖భారత్ పై పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం
- ❖రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదన్న మంత్రి నాదెండ్ల
- ❖బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని అధికారులకు ఆదేశం
- ❖కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలని హెచ్చరిక
- ❖గృహ అవసరాలకే తొలి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టీకరణ

రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గృహ, వాణిజ్య అవసరాలకు సరిపడా గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, మిగతా 2లో

### చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో

# ఆర్థిక విధ్వంసం

### ఆర్థిక గణాంకాలతో విరుచుకుపడ్డ జగన్

### రూ. 20 వేల కోట్ల అప్పుల మాయాజాలం

- }విచ్చలవిడి దోపిడీ - విశాఖ భూదోపిడీయే నిదర్శనం
- }రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెట్టారు: జగన్
- }బడ్జెట్‌లో అన్నీ మోసపూరిత అంకెలే ఉన్నాయన్న జగన్
- }తాము ఐదేళ్లలో చేసిన అప్పుల కంటే రెండేళ్లలో చంద్రబాబు ఎక్కువ చేశారని ఆరోపణ
- }ట్రెజరీలో మినిమం బ్యాలెన్స్ కూడా ఉండటం లేదని విమర్శ
- }ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు.
- }రాష్ట్రంలో ఆదాయం తగ్గి, అప్పులు అమాంతం పెరిగాయని, దీనికి కాగ్ నివేదికే సాక్ష్యమని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు.బుధవారం తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆదాయం తగ్గి, అప్పులు అమాంతం పెరిగాయని, దీనికి కాగ్ నివేదికే సాక్ష్యమని పేర్కొన్నారు. మిగతా 2లో



### పానిక్ హార్వెస్టింగ్ చేయొద్దు..

## రొయ్యల రైతులకు మంత్రి సూచన



- ▸▸వైసీపీది తప్పుడు ప్రచారం: అచ్చెన్న
- ▸▸మధ్యప్రాచ్యం దేశాల్లో ఉద్రిక్తతలు, గల్ఫ్ ప్రాంతంలో ఏర్పడిన పరిస్థితులపై ఆక్వా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.
- ▸▸ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సభ్యులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మధ్యప్రాచ్యం దేశాల్లో ఉద్రిక్తతలు, గల్ఫ్ ప్రాంతంలో ఏర్పడిన పరిస్థితులపై ఆక్వా రైతులు ఆందోళన మిగతా 2లో

## నియామకంలో తన ప్రమేయం ఉండాల్సిందే

డొనాల్డ్ ట్రంప్ తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. "అతను ప్రశాంతంగా జీవించగలడని నేను అనుకోవడం లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ మృతి తర్వాత ఆయన కుమారుడైన 56 ఏళ్ల మొజ్తబా ఖమేనీని కొత్త అధినేతగా ఎన్నుకున్నారు. ఈ నిర్ణయంపై ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇరాన్ ఈ నాయకుడిని ఎన్నుకోవడంపై నేను సంతోషంగా లేను. అతను ప్రశాంతంగా బతకలేడు" అని స్పష్టం చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ నియామక ప్రక్రియలో వెనెజువెలా తరహాలోనే తన ప్రమేయం కలిగి ఉండాల్సిందని ఆయన అభిప్రాయపడ్డారు.అంతేకాదు, ఖమేనీ విధానాలు గత పాలకుల మాదిరే కొనసాగితే ఐదేళ్లలో మరో యుద్ధం తప్పదని ట్రంప్ హెచ్చరించారు. "ఆ పదవిలో కొనసాగాలంటే అతను మా అనుమతి తీసుకోవాలి. లేకపోతే ఎక్కువ కాలం ఉండలేడు" అని ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ వ్యాఖ్యానించారు.

## ఇరాన్‌పై అమెరికా యుద్ధంతో ప్రయోజనం పొందుతున్న దేశం రష్యా

ఉద్రిక్తతల వల్ల ప్రపంచంలో ఇంధన ధరలు భారీగా పెరుగుతున్నాయని అన్నారు. దీని వల్ల ఈ యుద్ధం వల్ల గెలిచిన వారెవరైనా ఉన్నారా అంటే రష్యా మాత్రమే అన్నారు. బ్రస్సెల్స్‌లో ఈయూ రాయబారుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉక్రెయిన్‌పై రష్యా నాలుగేళ్లుగా యుద్ధం చేస్తోందని, ఈ యుద్ధాన్ని కొనసాగించడానికి తాజా ఇంధన ధరల పెరుగుదల మంచి ఆర్థిక వనరుగా మారిందని అన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల పైనే ప్రధాన దృష్టి ఉండటంతో ఉక్రెయిన్‌పై కొంత శ్రద్ధ తగ్గిందని అన్నారు. తద్వారా రష్యా ప్రయోజనం పొందుతోందని అన్నారు. అంతర్జాతీయ చట్టాలను అమెరికా సవాల్ చేస్తోందని, వీటిని పరిరక్షించాల్సిన బాధ్యత ఈయూపై ఉందని ఆంటోనియా కోస్టా పేర్కొన్నారు.ఈ అంశంపై చర్చించేందుకు పశ్చిమాసియాలో భాగస్వామ్య పక్షాలన్నీ ఒకే తాటిపైకి రావాల్సి ఉందని అన్నారు. బాంబుల ద్వారా స్వేచ్ఛా, మానవ హక్కులు సాధించలేమని అన్నారు. అంతర్జాతీయ చట్టాల ద్వారానే ఇది సాధ్యమని అన్నారు. ఈ పరిస్థితులు మరింత తీవ్రరూపం కాకుండా చూడాలని లేదంటే పశ్చిమాసియా, యూరప్‌తో పాటు ఇతర ప్రాంతాలకు కూడా ముప్పేనని అన్నారు.

## గల్ఫ్ ఫ్యూచర్ డిసైడ్ చేసేది మీరు కాదు.. మేమే: ఇరాన్

యుద్ధం ముగింపు ఒక్కటే మిగిలి ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒకవైపు ప్రకటనలపై ప్రకటనలు చేస్తుంటే.. ఇరాన్ మాత్రం అందుకు ధీటుగా బదులిస్తోంది. తమకు ఏమీ కాలేదని, ఇక నుంచి తమ నుంచి ఎదుర్కోబోయే పరిణామాలను ప్రపంచం చూడబోతుందనే అర్థం వచ్చేలా ఇరాన్ కౌంటర్ల మీద కౌంటర్లు ఇస్తోంది. తమను తక్కువగా అంచనా వేయొద్దని ట్రంప్‌కు నేరుగా వార్నింగ్ కూడా ఇచ్చింది. తమతో యుద్ధాన్ని ముగించేది మీరు కాదని, ఆ యుద్ధానికి ముగింపు తామిస్తామంటూ స్పష్టం చేసింది. ' యుద్ధం ముగించేది మీరు కాదు. మేం. గల్ఫ్? ఫ్యూచర్ డిసైడ్ చేసేది కూడా మేమే. మీపై(అమెరికా-ఇజ్రాయెల్) దాడులు చేస్తూనే ఉంటాం' అని ఇరాన్ హెచ్చరించింది. కాగా, ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధానికి త్వరలోనే ముగింపు దొరుకుతుందన్నారు. ఇరాన్‌పై తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధిండానికి చాలా చేరువలో ఉన్నామన్నారు. మరోవైపు అంతర్జాతీయంగా చమురు సరఫరాకు సంబంధించి ఇరాన్‌ను హెచ్చరించారు. అంతర్జాతీయంగా చమురు సరఫరాలో అంతరాయం కలిగిస్తే ఇరాన్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని వార్నింగ్ ఇచ్చారు. అమెరికా, ఇజ్రాయెల్‌లు సంయుక్తంగా ఇరాన్‌పై చేస్తున్న యుద్ధంపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్ యుద్ధంతో ప్రపంచ చమురు సరఫరాపై ప్రభావం ఉంటుందన్నారు. యుద్ధం ఇలాగే కొనసాగితే మాత్రం 30 రోజుల్లో హర్మూజ్ జలసంధి పూర్తిగా మూతబడిపోతుందని, అదే గనుక జరిగితే ప్రపంచ వ్యాప్తంగా సంక్షోభం తప్పదని వార్నింగ్ ఇచ్చారు

## నా పార్టీకి నేనేంటో తెలుసు.. అన్నీ అబద్ధపు ప్రచారాలే

హుండీ కానుకలపై కుట్రలను ఆయన తీవ్రంగా ఖండించారు. పరకామణిలో 2025 జనవరిలో జరిగిన చోరీ చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగిని అప్పుడే అరెస్టు చేసి, కేసులు నమోదు చేసి, బంగారం రికవరీ కూడా చేశారని భాను ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ రోజు సాక్షి పత్రికలోనూ ఈ వార్త ప్రచురితమైందని తెలిపారు. అయితే ఇప్పుడు దాన్ని కొత్తగా జరిగినట్టు పెద్ద అక్షరాల్లో వార్తలు రాయడం వెనుక తిరుమల హుండీకి కానుకలు రాకుండా చేసే కుట్ర ఉందని ఆయన ఆరోపించారు.2023, జూన్ 13న భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ బోర్డు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు శివశంకర్ అనే విజిలెన్స్ అధికారి.. భక్తుల నుంచి దొంగతనం చేసిన దొంగను ఆలయంలో పట్టుకున్నారని తెలిపారు. ఆ దొంగ నుంచి శివశంకర్ డబ్బులు కొట్టేశారని భాను ప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. అతన్ని ప్యారెంట్ డిపార్ట్‌మెంట్‌కు పంపి కరుణాకర్ రెడ్డి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రవికుమార్ ఇష్యూలో సాక్ష్యాలను తారుమారు చేయడంలో శివశంకర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. హుండీలో దొంగతనం చేసిన రవికుమార్‌తో చెట్టుకింద పంచాయితీ చేసి భాగాలు పంచుకున్నారని వ్యాఖ్యలు చేశారు.టీటీడీలో అవినీతి జరగలేదని తడిబట్టలతో తాను ప్రమాణం చేస్తానని.. కమీషన్లు తీసుకోలేదని ప్రమాణం చేస్తావా? అని భూమన కరుణాకర్‌రెడ్డికి సవాల్ విసిరారు. తన పార్టీకి తాను ఏమిటో తెలుసన్నారు. నెయ్యి కొరత లేదని, తిరుమలను టార్గెట్ చేసి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. వారు ప్రింట్ చేసిన భగవద్గీత ముందు మాటలో 'మాట తప్పని.. మడమ తిప్పని' అని రాసుకున్నారని.. కానీ కంటెంట్ లేని లక్షల పుస్తకాలు గోదాముల్లో పడి ఉన్నాయని సెటైర్ విసిరారు. టీటీడీపై చేసే రాజకీయ ఆరోపణలకు టీటీడీ ఈవో సమాధానం చెప్పాల్సిన పని లేదన్నారు. టీటీడీకి ఉన్న క్రెడిబిలిటీని దెబ్బతీయడానికి తాడేపల్లి ప్యాలెస్ అనకొండలను వదులుతోందని ఆరోపించారు. తిరుమలలో ఆదిశేషుడు ఉన్నారని.. వారి ముందు ఈ అనకొండలు ఏమీ చేయలేవని భాను ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్‌పై చీటింగ్ కేసు: చర్చి ట్రస్ట్ పేరుతో రూ. 25 లక్షల మోసం

చెందిన సీబీఎస్సీ చర్చి ట్రస్ట్ సభ్యులు, దాని రెన్యువల్ కోసం 2021లో అప్పటి ఎంపీ నందిగం సురేశ్‌ను ఆశ్రయించారు. ఈ పని పూర్తి చేయడానికి సురేశ్ రూ. 25 లక్షలు డిమాండ్ చేశారని, ఆ మేరకు ఉద్దండరాయునిపాలెంలోని ఆయన నివాసంలో నగదు అందజేసినట్లు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే, ఏళ్లు గడుస్తున్నా పని పూర్తి కాకపోవడంతో పాటు, ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే ఆయన తమను బెదిరింపులకు గురిచేశారని ట్రస్ట్ సభ్యుడు ఆరోపించారు.బాధితుడి ఫిర్యాదును స్వీకరించిన సూర్యారావుపేట పోలీసులు, మాజీ ఎంపీపై సెక్షన్ 318(4) (చీటింగ్), 351(2) (నేరపూరిత బెదిరింపు) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇప్పటికే అమరావతి భూముల వ్యవహారం, గతంలో జరిగిన దాడుల కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొని, జైలు నుంచి విడుదలైన నందిగం సురేశ్‌కు, ఈ తాజా చీటింగ్ కేసు రూపంలో కొత్త తలనొప్పి మొదలైంది.వైసీపీ ఎంపీ నందిగం సురేశ్(ఎజూ వీూ చీుఅఎఱఱ్ఞుఎ ాబతీవంష్ర)పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు అయింది. రూ. 25 లక్షలు మోసం చేశారని అందిన ఫిర్యాదుపై పోలీసులు చర్యలు చేపట్టారు.నందిగం సురేశ్ ఎంపీ ఉన్న సమయంలో ట్రస్ట్ రెన్యూవల్ కోసం తమ నుంచి రూ. 25 లక్షలు తీసుకుని మోసం చేశారని సీబీసీఎన్‌సీ ట్రస్టు సభ్యుడు సూర్యారావు పోలీసులకు తెలిపారు. ఈ మేరకు నందిగం సురేశ్‌పై పోలీసులు ఛీటింగ్ కేసు నమోదు చేశారు. త్వరలో నోటీసులు విచారించనున్నారు. విచారణలో నందిగం సురేశ్ ఇచ్చిన వివరణతో పోలీసులు తదపరి చర్యలు తీసుకునే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. మరోవైపు పోలీసులు తమకు న్యాయం చేయాలని బాధితుడు కోరారు.

## ఏపీ ప్రజలు ఆందోళన చెందొద్దు... మన వద్ద గ్యాస్ కొరత లేదు

సరఫరాలో ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన భరోసా ఇచ్చారు.అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో, రాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలు, సరఫరాపై మంత్రి మంగళవారం ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కీలక సమయంలో గ్యాస్‌ను అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా జిల్లా జాయింట్ కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కృత్రిమ కొరత సృష్టించడం, ఇష్టానుసారం ధరలు పెంచడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గృహ అవసరాలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడటమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని మంత్రి తెలిపారు. అవసరమైతే, వాణిజ్య అవసరాలకు ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేస్తామన్నారు. రోజువారీ నిల్వల్లో ఏమాత్రం తేడా వచ్చినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని, సరఫరా వ్యవస్థను పూర్తి అప్రమత్తంగా ఉంచాలని అధికారులకు సూచించారు.

## పానిక్ హార్వెస్టింగ్ చేయొద్దు.. రొయ్యల రైతులకు మంత్రి సూచన

చెందాల్సిన అవసరం లేదని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సభ్యులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రొయ్యల రైతులు పానిక్ హార్వెస్టింగ్ చేయవద్దని మంత్రి సూచించారు. మధ్యప్రాచ్యం దేశాలకు భారత సముద్ర ఆహార ఎగుమతులు కేవలం 3 -- 4 శాతం మాత్రమే అని మంత్రి వెల్లడించారు.ఇతర దేశాలకు సముద్ర ఆహార ఎగుమతులు యథావిధిగా కొనసాగుతున్నాయని వివరించారు. అమెరికా మార్కెట్‌లో త్వరలో రొయ్యల డిమాండ్ పెరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా 50, 60 కౌంట్ రొయ్యలకు అక్కడ మంచి డిమాండ్ ఉందని తెలిపారు. కంటైనర్ల కొరత ఉందన్న వార్తలు అసత్యమని చెప్పారు మంత్రి. అలాంటి వదంతులు రాకుండా ఎగుమతుల పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. రైతులు వదంతులను నమ్మకుండా ఆక్వాకల్చర్ కార్యకలాపాలను కొనసాగించాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. రాష్ట్రంలో పండించిన పంటలకు మద్దతు ధర దక్కడం లేదంటూ వైసీపీ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. సొంత పత్రికలో తప్పుడు కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని మంగళవారం హెచ్చరించారు. 'వైసీపీ హయాంలో రైతులు అప్పులపాలై నష్టాల ఊబిలో కూరుకుపోయారు. కూటమి ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తోంది. అర్హులైన రైతులందరికీ అన్నదాత సుఖీభవ, విపత్తులకు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా అందిస్తున్నాం. పంటలకు కనీస మద్దతు ధర పథకాన్ని అమలు చేస్తున్నాం' అని అచ్చెన్న వివరించారు.

# రైతులు, లబ్ధిదారులకు ప్రభుత్వం ఉగాది కానుకలు

పాలనలో సాంకేతికతను మరింత తీసుకువచ్చేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. డేటా డ్రివెన్ గవర్నెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం కూడా గణనీయంగా పెరగాలని అన్నారు. డిజిటల్ లిటరసీని పెంచాలని ఈ సంవత్సరం లక్ష్యంగా పెట్టుకుందామని సూచించారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.సెప్టెంబర్‌లో ప్రాజెక్టులు పూర్తి చేసి యాక్షన్ టేకెన్ రిపోర్టు అందరిముందు పెడతామని ముఖ్యమంత్రి అన్నారు. అందుకు అనుగుణంగానే కలెక్టర్లు పెట్టుబడుల ప్రతిపాదనలకు సంబంధించిన ప్రాజెక్టులపై వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టులన్నీ వచ్చే బాధ్యతను జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని పేర్కొన్నారు. మార్చి 23వ తేదీన ఆర్సెలార్మిట్టల్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు.రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. 2028 మార్చిలోగా పూర్తి చేసేలా లక్ష్యం నిర్దేశించుకున్నట్లు తెలిపారు. కొప్పర్తి, ఓర్వకల్లు లాంటి ప్రాంతాలు పారిశ్రామిక క్లస్టర్లుగా తయారు కావాలని ముఖ్యమంత్రి అన్నారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రజల్లోకి ప్రభుత్వ విధానాలు సమర్థంగా వెళ్లాలని కలెక్టర్లకు సూచించారు.పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై చర్చ జరగాలని చంద్రబాబునాయుడు అన్నారు. పీ4 కూడా ఒక గేమ్ ఛేంజర్ అని, కానీ రావడానికి కొంత సమయంపడుతుందని అన్నారు. దీని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కలెక్టర్లు పీ4ను మానిటర్ చేయాలని ముఖ్యమంత్రి కోరారు. 2047 నాటికి రూ.55 లక్షల తలసరి ఆదాయం మన లక్ష్యమని అన్నారు.ప్రభుత్వం పని చేసేది మిలియనీర్లు లేదా బిలియనీర్ల కోసం కాదని పేదల అభ్యున్నతి కోసమని ముఖ్యమంత్రి అన్నారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులు స్వయం బ్రాండ్‌తో మార్కెటింగ్ చేసేలా దృష్టి పెట్టాలని అన్నారు. ఇరాన్ సహా ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధ ప్రభావాలు మనపై కూడా పరోక్షంగా పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రవాసాంధ్రులు వేర్వేరు దేశాల్లో విస్తరించి ఉన్నారని అన్నారు. కొన్ని ఉత్పత్తుల ధరలు పెరుగుతుంటే, గుడ్లు, అరటి పండు లాంటి ఉత్పత్తుల ధరలు పడిపోతున్నాయని అన్నారు. ప్రత్యామ్నాయ మార్కెట్లకు మన ఉత్పత్తులు చేరుకోవాలని అన్నారు.అధికారులు, ప్రభుత్వం, ప్రజల మధ్య స్పష్టత సమన్వయం లేకుంటే అనుకున్న ఫలితాలు రావని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 20 నెలల కాలంలో సమష్టి కృషితో ఒక నూతన రాజకీయ, పాలనా సంస్కృతికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. అభివృద్ధి-సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. మార్చి 13న అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేస్తామని తెలిపారు. ప్రతినెలా సంక్షేమ పథకాలపై సంక్షేమ క్యాలెండర్ ను విడుదల చేస్తామన్నారు. జులైలో వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తామని, 2027లో పోలవరాన్ని జాతికి అంకితమిస్తామని చంద్రబాబు ప్రకటించారు. అలాగే వచ్చే ఏడాది మార్చినాటికి రాష్ట్రంలో ఎక్కడా భూ వివాదాలు లేకుండా చేస్తామన్నారు. ఏ కారణం చేతనైనా ప్రజల ప్రాణాలకు ఇబ్బందులు కలిగితే సహించబోమని స్పష్టం చేశారు.ఇటీవల రాష్ట్రంలో కలకలం రేపిన శ్రీకాకుళం దయేరియా, రాజమండ్రి కల్తీపాలు, వేట్లపాలెం బాణసంచా ఘటనలు తనను తీవ్రంగా కలచివేశాయన్నారు. అధికారుల ఉదాసీనత, పర్యవేక్షణ లోపంతోనే ఈ ఘటనలు జరిగాయన్న సీఎం.. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. 4 నెలల్లో 4 రోజులు సీనియర్ ఐఏఎస్ అధికారులంతా గ్రామాలకు వెళ్లి పర్యటించాలని ఆదేశించారు.

### విజన్ 2047 దిశగా అడుగులు

ఒకప్పుడు తాను 'విజన్ 2020'ని ప్రకటించినప్పుడు విమర్శించిన వారు సైతం, నేడు ఆ లక్ష్యాలు సాధ్యమవడాన్ని చూసి 'విజన్ 2047' వైపు అడుగులు వేస్తున్నారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. మనం తీసుకునే కొన్ని నిర్ణయాలు దీర్ఘకాలంలో అద్భుతమైన ఫలితాలను ఇస్తాయని, అందుకే అభివృద్ధి సాధించడానికి ఉన్న అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఉదాసీనతకు తావులేకుండా, ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు.

### సూపర్ సిక్స్ - సూపర్ హిట్

గత 20 నెలల్లో తమ ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను అత్యంత పారదర్శకతతో అమలు చేసి, వాటిని సూపర్ హిట్ చేశామని సీఎం ప్రకటించారు. వీటితో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. ఈ ఏడాది లక్ష్యాలను చేరుకోవడానికి 15 పాయింట్లతో కూడిన కొత్త ప్రణాళికను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు.ముఖ్యమంత్రి తన ప్రసంగంలో వ్యవసాయ, గృహ నిర్మాణ రంగాలపై కీలక ప్రకటనలు చేశారు. రైతుల సంక్షేమం కోసం ఉద్దేశించిన 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఉగాది కానుకగా ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. ఉగాది పర్వదినం నాడే రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 50 వేల ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని మరింత ఉధృతంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.గతంలో భారంగా మారిన విద్యుత్ రంగాన్ని సంస్కరించామని, ట్రూఅప్ నుంచి ట్రూడౌన్ దిశగా మార్పులు తీసుకువచ్చి విజయం సాధించామని చంద్రబాబు తెలిపారు. మైక్రో గ్రిడ్లను బలోపేతం చేయడం ద్వారా ప్రజలపై విద్యుత్ భారాన్ని మరింత తగ్గించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు."ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలి" అనే సరికొత్త లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం అన్నారు. ఇందులో భాగంగానే 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' ఏర్పాటు చేశామని, కొత్త ఆలోచనలతో వచ్చే యువతను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఆర్థిక అసమానతలు తొలగిపోయి, సామాన్యుడి జీవన ప్రమాణాలు పెరిగే వరకు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం

రాష్ట్ర ఆదాయం, ఖర్చుల మధ్య వ్యత్యాసాన్ని జగన్ లెక్కలతో సహా వివరించారు. వైసీపీ హయాంలో 2023-24లో రాబడులు రూ. 1,70,767 కోట్లు ఉండగా, చంద్రబాబు వచ్చాక తొలి ఏడాది అది రూ.1,68,024 కోట్లకు పడిపోయిందన్నారు. చంద్రబాబు హయాంలో రెవిన్యూ లోటు 56 శాతం, ద్రవ్య లోటు 30 శాతం పెరిగిందని పేర్కొన్నారు. రెవిన్యూ లోటు ఏకంగా రూ. 60,285 కోట్లకు చేరిందన్నారు. చంద్రబాబు రెండేళ్లలోనే రూ.3.2 లక్షల కోట్లు అప్పులు తెచ్చారని దుయ్యబట్టారు. వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో చేసిన మొత్తం అప్పు రూ.3.31 లక్షలతో పోలిస్తే, వీరు కేవలం రెండేళ్లలోనే దాదాపు అంతే అప్పు చేశారని మండిపడ్డారు.ప్రభుత్వం అసెంబ్లీలో చెప్పే అప్పుల లెక్కలకు, కాగ్ రిపోర్టుకు మధ్య రూ. 20 వేల కోట్ల వ్యత్యాసం ఉందని జగన్ ఆరోపించారు. బడ్జెట్ అప్పులు రూ. 60,485 కోట్లు అని ప్రభుత్వం చెబితే, కాగ్ మాత్రం రూ. 81,071 కోట్లు అని తేల్చిందని, వాస్తవాలను దాచిపెడుతున్నారని విమర్శించారు. బడ్జెట్ వెలుపల చేసిన అప్పుల వివరాలను అడిగినా ప్రభుత్వం సమాధానం చెప్పలేదన్నారు. సభను తప్పుదోవ పట్టించిన అధికారులపై డీవోపీటీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.'ఇసుక, మట్టి, భూములు, లిక్కర్.. దేన్నీ వదలడం లేదు. అన్నింటా దోపిడీయే" అని జగన్ కూటమి పాలనపై ధ్వజమెత్తారు. విశాఖపట్నంలో రూ.5 వేల కోట్ల విలువైన 54 ఎకరాల ప్రభుత్వ భూమిని చంద్రబాబు బంధువు ఆక్రమించుకుంటున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆరోపించారు. ఈ దోపిడీ వల్లనే ప్రభుత్వానికి రావాల్సిన రాబడులు రావడం లేదన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని జగన్ దుయ్యబట్టారు. తమ హయాంలో 66.34 లక్షల మందికి పెన్షన్లు ఇస్తే, ప్రస్తుతం ఆ సంఖ్యను 60.69 లక్షలకు తగ్గించారని, కేవలం ఒక్క నెలలోనే 25 వేల పెన్షన్లు కట్ చేశారని ఆరోపించారు. అమ్మ ఒడి స్థానంలో తెచ్చిన ఈ పథకంలో 20 లక్షల మంది పిల్లల పేర్లను తొలగించారని మండిపడ్డారు. ప్రతి నిరుద్యోగికి రూ.1.08 లక్షల బకాయి పడ్డారని, దీనిపై అసెంబ్లీలో ప్రస్తావన లేదని విమర్శించారు. ఆడబిడ్డ నిధి (రూ. 1500), ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా వంటి హామీలకు బడ్జెట్‌లో సరైన కేటాయింపులు లేవన్నారు. రైతు సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం గాలికొదిలేసిందని జగన్ విమర్శించారు. మొదటి ఏడాది ఇవ్వాల్సిన అన్నదాత సుఖీభవ డబ్బులను ఎగ్గొట్టారని, కౌలు రైతులకు ఒక్క రూపాయి ఇవ్వడం లేదని తెలిపారు. మిర్చి, శనగ, మొక్కజొన్న, అరటి పంటల ధరలు దారుణంగా పడిపోయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మొక్కజొన్న రైతులు రూ.3,500 కోట్లు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొంథా తుపాను ఇన్‌పుట్ సబ్సిడీ కానీ, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం కానీ ఇప్పటివరకు అందలేదన్నారు. 16 రోజుల అసెంబ్లీ సమావేశాల వల్ల ప్రజలకు ఒరిగింది శూన్యమని ఆయన స్పష్టం చేశారు.ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చిందని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బడ్జెట్ గణాంకాల నుంచి అవినీతి వరకు పలు అంశాలపై గణంకాలతో సహా విమర్శలు గుప్పించారు. పరిపాలనాదక్షుడిగా బిల్డప్ ఇస్తున్న చంద్రబాబు, వాస్తవానికి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్నీ మోసపూరిత అంకెలే ఉన్నాయని జగన్ ఆరోపించారు. కాగ్ నివేదికను ఉదహరిస్తూ.. ప్రభుత్వం చూపిస్తున్న లెక్కలకు, వాస్తవాలకు పొంతన లేదని విమర్శించారు. "మేము ఐదేళ్లలో చేసిన అప్పుల కంటే చంద్రబాబు రెండేళ్లలోనే ఎక్కువ అప్పులు చేశారు" అని జగన్ ఫైర్ అయ్యారు. వైసీపీ హయాంలో కోవిడ్ కష్టాల్లో కూడా ఎన్బీసీ (నెట్ బారోయింగ్ సీలింగ్ ) పరిమితిని దాటలేదని, కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే నెట్ బారోయింగ్ సీలింగ్ దాటి విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే రూ. 3.31 లక్షల కోట్ల అప్పులు దాటేసిందని, జీఎస్‌డీపీ లో అప్పుల శాతం 5.089కి పెరిగిందని గణాంకాలు వివరించారు.రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం పడిపోవడానికి 'దోచుకో.. పంచుకో.. తినుకో..' అనే విధానమే కారణమని జగన్ విమర్శించారు. లిక్కర్ మాఫియా నుంచి భూములు కట్టబెట్టడం వరకు అన్నింటా అవినీతి జరుగుతోందని ఆరోపించారు.

# పాడి ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల్లో విక్రయించవచ్చు

విజయ డెయిరీ వివాదంపై ఆయన స్పందించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.తెలంగాణ విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి చేసిన ఆరోపణలపై లోకేశ్ మాట్లాడారు. తమరు చేసిన ఆరోపణలపై తాము సమీక్షిస్తున్నామని తెలిపారు. విజయ డెయిరీ పాలు శ్యాంపిల్స్‌ను తీసుకుని ఏపీడీడీసీఎఫ్ నాణ్యత పరీక్షలను నిర్వహిస్తోందని తెలిపారు. సీఏఎల్ఎఫ్-ఎన్డీడీబీ పరీక్ష నివేదికలనూ పరిశీలిస్తామని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్‌లో ర్యాండమ్‌గా శాంపిల్స్ సేకరిస్తున్నారని పేర్కొన్నారు. వన్ నేషన్, వన్ మార్కెట్ అనేది మోడీ నినాదమని, పాడి ఉత్పత్తులు ఇతర రాష్ట్రాల్లో కూడా విక్రయించవచ్చని తెలిపారు. నాణ్యత, వినియోగదారుల ఆరోగ్యానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.ఏపీ విజయ డెయిరీ పేరుతో మేఘన అనే సంస్థ కల్తీ పాలు అమ్ముతోందని గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ, తెలంగాణ విజయ డెయిరీ పేరుతో పాడి ఉత్పత్తులు విక్రయాలు జరుగుతున్నాయని తెలిపారు. అయితే తెలంగాణ విజయ డెయిరీ పాల ప్యాకెట్‌ను కొద్ది మార్పు చేసి ఏపీలో విక్రయిస్తున్నారు. తద్వారా తెలంగాణ విజయ డెయిరీకి పేరు చెడిపోతోందని గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు. అలాగే ఈ విషయంలో ఏపీ ప్రభుత్వానికి కూడా తాను విజ్ఞప్తి చేసింది. వైఎస్ జగన్ హయాంలో ఏపీ విజయ డెయిరీ అనుతులు తీసుకుని గుజరాత్‌లో పాడి ఉత్పత్తులు తయారు చేసి ఏపీలో అమ్ముతున్నారని అమిత్ రెడ్డి తెలిపారు. అయితే అమిత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలపై మంత్రి లోకేశ్ స్పందించి సమాధానం ఇచ్చారు.వైసీపీ నాయకత్వంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆలయాలపై దాడులు అంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాల విధ్వంసం జరుగుతున్నట్లు వైసీపీ ఫేక్ ముఠా ప్రచారం చేస్తోంది... ఇందులో ఎలాంటి వాస్తవం లేదు... వీటిని నమ్మొద్దు... ప్రజల మధ్య కులం, మతం, ప్రాంతం పేరుతో అలజడి రేపేందుకు యత్నిస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు."అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణం సందర్భంగా తీసిన వీడియోలతో ఫేక్ ప్రచారం చేస్తున్నారు. దేవాలయ గర్భాలయం, విమానగోపురం, అర్ధ మండపం రాతి నిర్మాణపు పనులు 60 శాతం పూర్తయ్యాయి. దేవస్థానం వైదిక కమిటీ సభ్యుల తీర్మానం ప్రకారం, ఆగమ సలహాదారుల సూచనల మేరకు ఫిబ్రవరి 28న శాస్త్రోక్తంగా పాత ఆలయాన్ని తొలగించారు. ఫేక్ ప్రచారం చేస్తున్న వైసీపీ పేటియం బ్యాచ్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రజలు నిజానిజాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను" అంటూ నారా లోకేశ్ ట్వీట్ చేశారు. ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏపీ పర్యాటక రంగంలో సరికొత్త శకం..ఏఐ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

కీలక చర్చలుఏపీ వారసత్వ సంపదకు డిజిటల్ సొబగులు..పర్యాటక రంగంలో సాంకేతిక విప్లవం తెస్తూ దేవాలయాలు, వారసత్వ కట్టడాల వద్ద పర్యాటకులకు అద్భుతమైన 'డిజిటల్ ఇమ్మర్సివ్' అనుభూతులు కల్పిస్తామని వెల్లడి'క్రియేటర్ ఎకానమీ'లో ఏపీ యువతకు గ్లోబల్ ప్లాట్‌ఫామ్..కళాకారులు, క్రియేటర్లకు బంపర్ ఆఫర్..పర్యాటక రంగంలో సరికొత్త ఉపాధి మార్గాలు కల్పిస్తామని పేర్కొన్న మంత్రి దుర్గేష్‌ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ కార్యాచరణ వెరసి గ్లోబల్ లీడర్‌గా ఏపీ టూరిజం ఎదిగేందుకు క్రమక్రమంగా అడుగులు పడుతున్నాయి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలకు అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా పర్యాటక శాఖ అడుగులు వేస్తోంది. ముంబయి పర్యటనలో ఉన్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ రెండో రోజు బాంబే ఎగ్జిబిషన్ సెంటర్ లో జరుగుతున్న 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పోలో'ఏరోస్ ఇన్నోవేషన్' ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందంతో ఫలప్రదమైన సమావేశాన్ని నిర్వహించారు. భారతీయ సంస్కృతి, పురాణాలు, భాషలు, కథా సంప్రదాయాలను లోతుగా అర్థం చేసుకునేలా రూపొందించిన ఏరోస్ ఇన్నోవేషన్ యొక్క 'లార్జ్ కల్చరల్ మోడల్స్' ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచంలోనే మొదటి 'కల్చరల్ ఏఐ' పర్యాటక వ్యవస్థను అభివృద్ధి చేసే అంశంపై మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ అత్యాధునిక సాంకేతికత ద్వారా మన రాష్ట్ర సంస్కృతిని ప్రపంచవ్యాప్తం చేయవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల మార్గదర్శకత్వంలో రాష్ట్రంలోని పురాతన దేవాలయాలు, చారిత్రక వారసత్వ కట్టడాలు, గొప్ప సాంస్కృతిక గాథల చుట్టూ పర్యాటకులకు అద్భుతమైన 'ఇమ్మర్సివ్ డిజిటల్ జర్నీ' అనుభూతులను అందిం చడమే ఈ చొరవ ప్రధాన ఉద్దేశ్యం. తద్వారా అభివృద్ధి చెందుతున్న 'క్రియేటర్ ఎకానమీ' (సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ), విస్తృతమైన 'ఆరెంజ్ ఎకానమీ'లో ఆంధ్రప్రదేశ్ యువత కీలక పాత్ర పోషించి ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. సాంకేతికత, సంస్కృతి, పర్యాటక రంగాలను అనుసంధానం చేస్తూ కొత్త ఆర్థిక అవకాశాలను సృష్టించే దిశగా ఏరోస్ ఇన్నోవేషన్ మరియు ఏపీ పర్యాటక శాఖ కలిసి పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

# నిరుపయోగంగా పర్యాటక శాఖ బస్సులను ఉంచొద్దు

తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (టీజీటీడీసీ) కార్యాలయంలో సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరి, ఇతర ఉన్నతాధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పర్యాటక ఆస్తుల వినియోగం, ప్రాచుర్యం, ప్రచారం, ఆదాయ మార్గాలు, హరిత హోటళ్ల నిర్వహణ, పెండింగ్ పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రధాన పర్యాటక ప్రాంతాల్లో సూచిక బోర్డులు, ఫుడ్ కోర్టులు, టూరిజం సమాచార కేంద్రాలు వంటి ప్రాథమిక సౌకర్యాల స్థితిగతులపై మంత్రి సమీక్షించారు. బోటింగ్ సౌకర్యాలు, కాటేజీలు, వ్యూ పాయింట్లు, హరితహోటళ్ల నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. పర్యాటక రంగ అభివృద్ధి, బ్రాండింగ్, ప్రమోషన్, ప్రచారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.పర్యాటక ప్రచారంపై ఆయా రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేసి వాటికి ధీటుగా మన పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖ పర్యాటక ప్రదేశాలకు పర్యాటకులు సులభంగా చేరుకునేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, సాధ్యమైనంత త్వరగా వీటిని పూర్తి చేయాలన్నారు. కేవలం దారి చూపడమే కాకుండా, ఆయా ప్రాంతాల చరిత్ర, ప్రాధాన్యతను బోర్డులపై క్లుప్తంగా వివరించాలని తెలిపారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు, కళాకారులను ప్రోత్సహించేందుకు పర్యాటక కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. కళాకారులకు తగిన గుర్తింపు, ఆర్థిక చేయూత అందించే దిశగా చర్యలు ఉండాలని, ప్రసిద్ధ ప్రదేశాల్లో హంపి థియేటర్లు నిర్మించాలని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.పర్యాటక శాఖ ఆద్వర్యంలో ఆయా రూట్లలో నడుస్తున్న బస్సుల వివరాలను, ఆదాయంపై మంత్రి ఆరా తీశారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం పర్యాటక ప్యాకేజీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేయడంతో గణనీయంగా ఆదాయం తగ్గిందని మంత్రికి అధికారులు సర్ది చెప్పే ప్రయత్నం చెప్పగా మంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి బస్సులను కొనుగోలు చేశామని, వాటిని నిరుపయోగంగా ఉంచడం వల్ల ఆదాయం కోల్పోవాల్సి వస్తుందని, స్పెషల్ ప్యాకేజీలు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి, ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా చేపట్టిన సుమారు 84 పనుల పురోగతిపై ప్రాజెక్ట్ ల వారీగా సమీక్ష నిర్వహించారు. ఆధునిక పర్యాటక రంగంలో అమ్యూజ్‌మెంట్, థీమ్ పార్కులు కీలకమైన స్తంభాలుగా ఎదిగిన నేపథ్యంలో కుటుంబాలు వినూత్న అనుభూతుల కోసం, యువత సాహస క్రీడల కోసం , సామాన్య పర్యాటకులు కొత్తదనం కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొంటూ అమ్యూజ్‌మెంట్ రంగంలోని జాతీ య, అంతర్జాతీయ ఇన్వెస్టర్లను ఉద్దేశించి ప్రసంగించారు. స్థాని క ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, వేలాది ఉద్యోగాలను సృష్టిం చడం తద్వారా సమాజ జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పర్యాటక రంగంలో ఇన్వెస్టర్లకు అందిస్తున్న రాయితీలను తెలుపుతూ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు.

# పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్





**ఆలేరు మార్చి 11.(అఖండభూమి న్యూస్);** పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి, ముందుకు సాగుతున్నామని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్ అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను ఆమె మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పర్యవేక్షించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, పరిష్కారం కోసం నివేదిక నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కౌన్సిలర్ మల్లెల సరిత శ్రీకాంత్, వార్డు ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసిన సర్పంచ్ మమత



**ఆలేరు మార్చి 11. (అఖండభూమి న్యూస్):** పదవ తరగతి విద్యార్థులకు అవసరమైన పరీక్ష సామాగ్రిని గ్రామ సర్పంచ్ పరిదే మమత సంతోష్ అందజేశారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని రాఘవపురం గ్రామంలో ఆమె విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుకూలంగా ఉత్తీర్ణత సాధించి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులను వాహనదారులు పరీక్ష కేంద్రాలకు చేరెందుకు సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రికి వినతి



**బెల్లంపల్లి మార్చి 11(అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి (కేబినెట్ మంత్రి)గడ్డం వివేకానంద బుధవారం చెన్నూరులో జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్ ల ప్రమాణ స్వీకర సభ లో సీనియర్ కాంగ్రెస్ ఐ పార్టీ బిసి నాయకులు కొలిపాక శ్రీనివాస్ ఉగాది పండుగ సందర్భంగా అడ్వాన్స్ గా శుభాకాంక్షలు తెలియచేసి శాలువతో సన్మానం చేసారు. అనంతరం బెల్లంపల్లి లోని కన్నాల బస్తీలో గల పాల్ టెక్నిక్ కాలేజీని సింగరేణి సంస్థ ద్వారా మైన్స్ కళాశాల ఏర్పాటు చేయాలని బెల్లంపల్లి లో సింగరేణి సంస్థ తీసివేసిన జనరల్ మేనేజర్ కార్యాలయంలో సింగరేణి ఆస్తుల కబ్జాలపై ఎస్టేట్ కార్యాలయం ఏర్పాటు చేసి సింగరేణి ఆస్తుల స్వాహా చేసిన అవినీతి నాయకులపై చర్యలు తీసుకోవాలని,బెల్లంపల్లిలో సింగరేణి సంస్థ హాస్పిటల్లో స్పెషల్ డాక్టర్ లని నియామకం చేసి సింగరేణి కార్మిక కుటుంబాలకి న్యాయం చేయాలని బెల్లంపల్లిలోని సింగరేణి ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజల ఆరోగ్యము బాగు పై బెల్లంపల్లి నియోజకవర్గ బిసి నాయకులు.రేవంత్ రెడ్డి సైన్యం సోషల్ మీడియా సెక్రటరీ కొలి పాక శ్రీనివాస్ కోరారు.

## పేదింటి ఆడపడుచు వివాహానికి అండగా నిలిచిన బీర్ల ఫౌండేషన్



**రాజపేట మార్చి 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన బర్ల జయమ్మ శివరాజ్ కుమార్తె వివాహానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత అండగా నిలిచి, వివాహ కానుకను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి సేవా కార్యక్రమాలు అందించేందుకు బీర్ల ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల



**ఆలేరు మార్చి 11.(అఖండభూమి న్యూస్):** రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఇటీవల ఎన్నికైన నరేందర్ రెడ్డిని బుధవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలుపుతూ యాదగిరిగుట్ట శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఆలయం నియోజకవర్గం అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన తన వంతు సహాయ సహకారాలు నిరంతరం ఉంటాయని హామీ ఇచ్చారు.

## కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న వీఆర్వోను పరామర్శించిన బిజెపి నేతలు

సొసైటీ డైరెక్టర్ రీమల చంద్రరావు గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అరిమల రాజు





**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న రాజేంద్రపాలెం వీఆర్వో సత్యనారాయణ ఆయన తనయుడు ను కొయ్యూరు సొసైటీ డైరెక్టర్ రీమల చంద్రరావు గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అరిమిల రాజు బుధవారం పరామర్శించారు. గత వారం రోజుల క్రితం వీఆర్వో సత్యనారాయణ ఆయన తనయుడు రాజేంద్రపాలెంలో విధులు ముగించుకొని తిరిగి వస్తున్న సమయంలో చింతాలమ్మ ఘాట్రోడ్లో ఎదురిక వస్తున్న కారు బలంగా ఢీకోవడంతో తీవ్రంగా గాయపడ్డారు ప్రస్తుతం విశాఖపట్నం కెజిహెచ్ లో చికిత్స పొందుతున్న వీఆర్వో సత్యనారాయణ ను ఆయన తనయుడు నో బిజెపి నాయకులు పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్వో సత్యనారాయణ ఆయన తనయుడు త్వరగా కోలుకొని యధావిధిగా విధుల్లో చేరాలని ఆకాంక్షించారు.

# భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే స్ఫూర్తితో అందరికీ సమానమైన, నాణ్యమైన, ఉచిత విద్య కోసం పోరాడుదాం



**యాదగిరిగుట్ట మార్చి 11. (అఖండభూమి న్యూస్);** భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే స్ఫూర్తితో దేశంలోని అందరికీ సమానమైన, నాణ్యమైన, ఉచిత విద్య కోసం సంఘటితంగా ఉద్యమిద్దమని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు బేజాడి వినోద అన్నారు. సావిత్రి బాయ్ పూలే 129 వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాలికల విద్య, సంక్షేమం కోసం సావిత్రి బాయ్ పూలే అసాధారణ కృషి చేస్తూ, అనేక ఆటుపోట్లను తట్టుకొని సాగించిన పోరాటాల స్ఫూర్తితో విద్యార్థులు విజ్ఞాన, మహిళా సాధికారత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయురాలు గానే కాకుండా సావిత్రి బాయ్ పూలే మానవతా మూర్తిగా, సంఘసంస్కర్తగా అనేక కార్యక్రమాలు నిర్వహించాలని గుర్తు చేశారు. భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేందుకు జాతీయ ఉపాధ్యాయ దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆమె ఆశయాల వెలుగులో నాణ్యమైన విద్య కోసం విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆ కాలంలో విద్య అందరికీ అందాలని సామాజిక, సాంస్కృతిక ఆధిపత్యాలు రద్దు కావాలని భావించి పూలే దంపతులు అసమాన పోరాటాలు చేశారని వివరించారు. 1948లోనే బాలికల విద్య కోసం తొలి మహిళా పాఠశాలను స్థాపించి, విద్యను సామాన్యులకు, మహిళలకు అందుబాటులోకి తెచ్చిన ఆమె కృషి ప్రశంసనీయమని అన్నారు. దేశంలో పాలక ప్రభుత్వాలు అనాలోచిత నిర్ణయాలతో దేశంలో సామాజిక రుగ్మతలు, వివక్షతలు, అసమానతలు విజృంభిస్తున్నాయని ఆరోపించారు. పాలక ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా యువత అక్షర పోరాటంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో మహిళలకు తగిన ప్రాతినిధ్యం, అవకాశాలను కల్పించాలని కోరారు. మహిళలపై జరుగుతున్న ఆధిపత్య దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నేటి యువతరం మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి బాయ్ పూలే దంపతుల స్ఫూర్తితో న్యాయమైన ఉచిత విద్య కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు బండారు రాణి, మహంకాళి రుతు, తేజ, చిన్నారులు, విద్యార్థులు, మహిళలు, తదితరులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# బెల్లంపల్లి సింగరేణి ఏరియా హాస్పత్రి ని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లాగా తీర్చుదిద్దాలని వినతి






**బెల్లంపల్లి మార్చి 11(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ సింగరేణి అస్పత్రిని సూపర్ స్పెషాలిటీ అస్పత్రిలాగా చేయాలనీ బెల్లంపల్లి జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం సింగరేణి ఏరియా ఆస్పత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ పాండురంగచారీ కీ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత సంవత్సరం ఆగస్టు 1/8/2024న కార్మిక సంఘాలు ఒక్కరోజు నిరాహార దీక్ష చేసిన వెంటనే దిగివచ్చిన బెల్లంపల్లి శాసనసభ్యులు, సింగరేణి ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై తక్షణమే సింగరేణి చైర్మన్ తో మాట్లాడి అప్పుడున్నటువంటి సీఎంఓ బెల్లంపల్లి సింగరేణి ఆస్పత్రిని సందర్శించి,ఈ యొక్క ఆసుపత్రిని పూర్వ వైభవంగా తీసుకొస్తానని కార్మిక సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు. కానీ రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ సమస్యలు మాత్రము పరిష్కారం కాలేదు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది.ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం అలాగే బెల్లంపల్లి శాసనసభ్యులు చొరవ తీసుకొని బెల్లంపల్లి సింగరేణి ఆసుపత్రి నీ సూపర్ స్పెషలిస్ట్ ఆస్పత్రిగా తీర్చిదిద్దాలి,రిటైర్డ్ కార్మికులు మందుల కోసం వెళ్తే రెఫర్ టు బి జోన్ ఆసుపత్రికి రిఫర్ చేయడం అనివార్యం అయిపోయింది.గతంలో సీఎంఓ సుజాత రిటైర్డ్ అయ్యారు.ఆమె కార్మిక సంఘాలతో మాట్లాడుతూ.. సెప్టెంబర్ 2024 మొదటి వారంలో సమస్యలు పరిష్కరించి,ఎలాంటి లోటు లేకుండా ఫిజీషియన్నును డాక్టర్స్ ను అలాగే స్టాఫ్ నర్సులను నియమిస్తామని కార్మిక సంఘాల నియోజకవర్గ శాసనసభ్యులు ఎదుట హామీ ఇవ్వడం జరిగింది.కానీ రెండు సంవత్సరాలు గడిచిన యొక్క ఆస్పత్రి పరిస్థితిని పట్టించుకునే నాధుడు కరువయ్యాడు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో బెల్లంపల్లి సింగరేణి ఆసుపత్రిని సూపర్ స్పెషల్ లిస్ట్ ఆసుపత్రిగా చొరువా తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కార్మిక సంఘాల ఐక్యవేదిక జేఏసీ డిమాండ్ చేస్తున్నది.లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాల నాయకులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేస్తున్నది.ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.మని రామ్ సింగ్, ఏఐఎప్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎం .పోచ మల్లు సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్,టియుసిఐ.గోగర్ల శంకర్ ఐఎఫ్టియు తాళ్లపల్లి శ్రీనివాస్,పుల్లూరు పోశం,దుగ్గుట రాయలింగు కొత్తూరి నారాయణ మేకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు...


## సీఎం సహాయ నిధి.పేదలకు పెన్నిధి బుడ్డా రాజశేఖర్ రెడ్డి





**వేల్పనూరు, శ్రీశైలం మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** వేల్పనూరు సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గానికి చెందిన 73 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.59లక్షలు విలువగల చెక్కులను వేల్పనూరు నందు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** కె. కిష్టప్ప రాజమ్మ, కర్నూలు వారు అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,00,116 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు పి. దేవికకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## చలివేంద్రాలు,చలువ పందిర్లు ప్రజలకు వెంటనే ఏర్పాటు చేయాలి...!!

సి.పి.ఎం పార్టీ నాయకులు పి.పక్కిరీసాహెబ్ డిమాండ్..!!



**నందికొట్కూరు మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు కాలినడకన శ్రీశైలం వెళ్లే భక్తులకు ప్రజలకు వెంటనే చలివేంద్రాలు మరియు చలవ పందిర్లు ఏర్పాటు చేయాలని సి.పి.ఎం నాయకులు పి.పక్కిరిసాహెబ్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక పటేల్ సెంటర్లో మండు ఎండల్లో ప్రయాణికులు బస్సు ఎక్కడం పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా సి.పి.ఎం నాయకులు పి.పక్కిరిసాహెబ్ మాట్లాడుతూ,మార్చి నెలలోనే ఎండలు విపరీతంగా ఉండడంతో ప్రజలు కాలినడక భక్తులు అల్లాడిపోతున్నారు.బయటకు రావడానికి ప్రజలు,వృద్ధులు,పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు,పట్టణానికి వివిధ మండలాల నుండి పనుల నిమిత్తం వచ్చే ప్రజలు త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు.బస్టాండ్,పాత బస్టాండ్,పటేల్సెంటర్,మిడుతూరు బస్ స్టాప్ లో ప్రయాణికులు బస్సుల కోసం గంటల తరబడి ఎదురు చూడాల్సి వస్తుంది.ఈ ప్రాంతాలలో చలువ పందిర్లు ఏర్పాటు చేయాల్సి ఉన్న మున్సిపాలిటీ అధికారులు,ఆర్టీసీ అధికారులు ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు.ఎండలు దృష్టిలో పెట్టుకొని వెంటనే చలువ పందిర్లు,చలివేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఎం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** వి. సుబ్రరాజు, కాకినాడ వారు అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,00,000 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని సీనియర్ అసిస్టెంట్ ఎన్. అనురాధకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిస్టిబొమ్మ దగ్ధం

బెల్లంపల్లి పట్టణ అధ్యక్షురాలు ధార కళ్యాణి ఆధ్వర్యంలో నిరసన



**బెల్లంపల్లి మార్చి 11(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బుధవారం భారతీయ జనత పార్టీ పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో పాతబస్టాండ్ చౌరస్తలో తెలంగాణ ప్రభుత్వ దిస్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...రైతుబంధు నిలిపివేస్తాం,అది ఒక వేస్ట్ స్కీమ్ అని అవమానించిన కారణంగా బెల్లంపల్లి పట్టణంలో పాత బస్టాండ్ చౌరస్తా వద్ద ముఖ్య మంత్రి పదవిలో ఉండి రేవంత్ రెడ్డి రైతు బంధువులు నిలిపి వేస్తున్నాం అది ఒక వేస్ట్ స్కీము అంతేకాకుండా రైతులందరూ రైతుబంధు వలన తాగుబోతుల అవుతున్నారని,సంబోధించడానికి భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఇదే రేవంత్ రెడ్డి మరి మొన్న సర్పంచి ఎన్నికల ముందు లోకల్ ఎలక్షన్స్ ముందు ఇదే మాట అంటే రైతులే తగిన గుణపాఠం చెప్పేవారన్నారు. రైతులే రాజులని కొలిచే మన దేశంలో రైతులను తాగుబోతు అని సంబోధించిన రేవంత్ రెడ్డి బహిరంగంగా రైతులకి క్షమాపణ చెప్పి తీరాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల,జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్,నాయకురాలు నల్లులు సంగీత, పట్టణ కోశాధికారి సంతోష అగర్వాల్, సోషల్ మీడియా కన్వీనర్ తోటపల్లి ఓం సాయి,ఎర్రోజు శ్రీనివాస్,చింతకింది లావణ్య,సుక్క మల్లేష్,గాదే సూర్య తేజ, జంగంపల్లి సాగర్,సందీప్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి, రైతుల ఖాతాలలో జమ చేయాలి

యూరియా బుకింగ్ యాప్ ను తక్షణమే రద్దుచేసి,
రైతులకు అవసరమైన యూరియాను అందించాలి.....
సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు డిమాండ్....



**భూదాన్ పోచంపల్లి మార్చి 11. (అఖండభూమి న్యూస్):** యాసంగి సీజన్ కు సంబంధించిన రైతు భరోసా నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి, రైతుల ఖాతాలలో జమ చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని భీమనపల్లి గ్రామంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమంలో భాగంగా ఆయన సిపిఎం నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఇబ్బంది పాలు చేస్తున్న యూరియా బుకింగ్ యాప్పు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా రైతులకు పెట్టుబడి సహాయం కింద ప్రతి ఎకరానికి సంవత్సరానికి 15వేల రూపాయలు ఇస్తామని చెప్పి, ఐదు పంటలకు గాను రెండు పంటలకు మాత్రమే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసి, మిగత మూడు పంటల డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయకుండా రైతులను మోసం చేస్తుందని ఆరోపించారు. యాసంగి సీజన్ పూర్తయి మరికొద్ది రోజులలో కోతలు కూడా రాబోతున్నాయి కానీ ప్రభుత్వం నేటికీ రైతు భరోసా నిధులు విడుదల చేయలేదని అన్నారు. ప్రభుత్వ రైతు భరోసా రైతుల ఖాతాలలో జమ కావకపోవడంతో రైతులు పంట సహాయం కోసం అనేకమంది ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుండి అప్పులు తెచ్చి, వడ్డీలు చెల్లించక ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వలన మరో మారు రైతాంగానికి చీకటి రోజులు రాబోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. యూరియా అక్రమ మార్గాలకు వెళ్లకుండా అరికడతామని ప్రభుత్వం గొప్పగా చెప్పి, యూరియా బుకింగ్ కోసం యాప్ ను రూపొందించడం వలన రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొత్తగా ప్రవేశపెట్టిన యూరియా యాప్ లో సాంకేతిక సమస్యలు, స్మార్ట్ ఫోన్ల కొరత, నెలరోజుల నిబంధన వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. యాప్ లో ఓటిపి రాకపోవడం, స్టాక్ ఉన్న చూపించకపోవడం, ఒకసారి బుక్ చేసుకుంటే మళ్ళీ నెల రోజుల వరకు అవకాశం లేకపోవడం, కింగ్ ఐదు నిమిషాలలో అయిపోవడం వలన రైతులు పంటలకు సకాలంలో యూరియా అందించలేక, పంటలన్నీ ఎర్రగా మారి దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతాంగం నిరక్షరాస్యులుగా ఉండడం, చిన్న, సన్న కారు రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్లు లేకపోవడం, కౌలు రైతులకు భూ యజమాని ఓటిపి చెప్పకపోవడం వలన ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. వెంటనే ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్పు రద్దుచేసి, పాత పద్ధతులలోనే యూరియాను రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, కలుకూరి బిక్షపతి, మాజీ ఎంపీటీసీ సభ్యులు బురుగు బిక్షపతి, నాయకులు ఉప్పునూతల యాదగిరి, చెరుకు చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు....

# నేడే గాంధీ భవన్‌లో డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పదవీ బాధ్యతల స్వీకారం...!

భారీగా తరలిరావాలని కురుపాటి గణేష్ పిలుపు




**నల్లగొండ జిల్లా:** మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రజల మనిషి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా (చైర్మన్) నేడు (గురువారం) పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు..హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవన్‌లో అత్యంత వైభవంగా జరగనున్న ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు సిద్ధమయ్యాయి..ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి మరియు టిపిసిసి అధ్యక్షులు ఈ పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,టిపిసిసి అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర మంత్రులు, సీనియర్ నాయకులు మరియు వివిధ జిల్లాల అధ్యక్షులు హాజరుకానున్నారు..

**నల్గొండ జిల్లా నుండి భారీగా తరలిరావాలి...!**

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్ ఒక ప్రకటన విడుదల చేశారు..ఆయన మాట్లాడుతూ, "దళిత, బహుజన గొంతుకగా, నిరంతరం ప్రజల పక్షాన నిలిచే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారికి ఈ కీలక బాధ్యతలు అప్పగించడం శుభపరిణామం. ఈ మహోత్సవానికి నల్గొండ జిల్లా నుండి ఎస్సీ విభాగం కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలి" అని కోరారు..నియోజకవర్గ అభివృద్ధిలోనూ, పార్టీ బలోపేతంలోనూ తనదైన ముద్ర వేసిన సత్యనారాయణ,రాష్ట్రస్థాయిలో ఎస్సీల సంక్షేమం కోసం మరిన్ని విప్లవాత్మక మార్పులు తీసుకువస్తారని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి..

# తుమ్మలపల్లి లో ఉత్సాహంగా సాగిన సీజన్-3 క్రీడల ఫైనల్...!

విజేతలకు బహుమతులు అందజేసిన
యత్తపు మధుసూదన్ రావు







**చండూరు మండలం మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో నిర్వహించిన సీజన్-3 క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా ముగిశాయి. ఈ టోర్నమెంట్ ఫైనల్ సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. విజేతలకు నగదు బహుమతులు: ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు యత్తపు మధుసూదన్ రావు సొంత నిధులతో బహుమతులను అందజేశారు..మొదటి బహుమతి : రూ.30,000/- రెండవ బహుమతి : రూ.20,000/-మూడవ బహుమతి : రూ.10,000/- ఈ సందర్భంగా మధుసూదన్ రావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇటువంటి పోటీలు దోహదపడతాయని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని పేర్కొన్నారు..హాజరైన ప్రముఖులు : ఈ కార్యక్రమంలో చండూరు మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ బోయపల్లి రాజేష్, బిఆర్ఎస్ పార్టీ చండూరు మండల ఉపాధ్యక్షులు కురుపాటి సుదర్శన్, ఆర్గనైజర్ కాశమళ్ళ అనిల్, మాదగోని అరుణ్, 1వ వార్డు ఇంచార్జ్ కల్లెట్ల మారయ్య తదితరులు అతిథులుగా హాజరయ్యారు..అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్రెడ్డి సంజీవ రెడ్డి, పోలోజు సత్యనారాయణ చారి, ఎస్సీ డిపార్ట్మెంట్ మండలాధ్యక్షులు కురుపాటి శేఖర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కాశీమళ్ళ శ్రీనివాస్ రావు, కాశీమళ్ళ శివ పాల్గొన్నారు..వీరితో పాటు గ్రామ ఉపసర్పంచ్ నిర్మల-లక్ష్మయ్య, వార్డు సభ్యులు కురుపాటి యేసాబ్, సల్వాది ఆర్యన్, కాశీమళ్ళ శ్రీనివాస్, భూతరాజు పరమేష్, కురుపాటి సంధ్య-శంకర్, కాశీమళ్ళ కిరణ్, కురుపాటి సురేష్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మరియు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# పలువురిని పరామర్శించిన గొంగిడి





**ఆలేరు మార్చి 11.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మాజీ ఎంపిపి సుశీల పితృమూర్తి మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బుధవారం నాడు హుటాహుటిన మృతునివాసానికి వెళ్లి, పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులర్పించారు అనంతరం. కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం యాదగిరిగుట్ట మండలంలోని, పెద్దకందుకూరు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గుండ్లపల్లి కృష్ణ మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకున్న ఆమె హుటాహుటిన మృతురాలి నివాసానికి వెళ్లి, పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలశ్రీబ వేసి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఆలేరు పట్టణంలోని రెడ్డి గూడెంకు చెందిన మల్ రెడ్డి సాంబి రెడ్డి పితృమూర్తి మరణించిన విషయం తెలుసుకున్న ఆమె హుటాహుటిన మృతుని నివాసానికి వెళ్లి, పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన ఎలగందుల రామరుషి సతీమణి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఆమె రామ రుషి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి

సిపిఎం డిమాండ్...




**బూర్గంపాడ్ మార్చి 11.(అఖండభూమి న్యూస్):** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని సారపాక , తాళ్ళగొమ్మూరు రైతువేదికలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి విద్యుత్ ఉన్నత అధికారి వేణుగోపాల చారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి భక్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సుందరయ్య నగర్ లో 33 కెవి విద్యుత్ తీగల వలన గతంలో అనేక ప్రమాదాలు జరిగాయి అని గుర్తు చేశారు. 33 కెవి విద్యుత్ తీసుకెళ్లాలని సూచించారు. సుందరయ్య నగర్ లో విద్యుత్ స్తంభాలు పురాతనం కావడం వలన విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయని అన్నారు. వానరాల వలన విద్యుత్తు తీగలు తెగిపోయి, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సుందరయ్య నగర్ లో 20 నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్ లో వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన విద్యుత్ అధికారులు సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పాపినేని సరోజన, ఎస్కె ఆబీదా, కనకం వెంకటేశ్వర్లు, మరియమ్మ, స్వప్న, లక్ష్మి, గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు....

# మాజీ జెడ్పిటిసి కి నివాళులర్పించిన ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీలో తీవ్ర విషాదం నెలకొంది. నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి భౌతిక కాయానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ బుధవారం నివాళులర్పించారు. తూప్రాన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న షబ్బీర్ అలీ, మోహన్ రెడ్డి మృతదేహాన్ని పరిశీలించి సంతాపం వ్యక్తం చేశారు. ఆసుపత్రి అధికారులతో మాట్లాడి, మోహన్ రెడ్డి మృతదేహానికి దగ్గరుండి పోస్టుమార్టం ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చూశారు. మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. పార్టీ ఒక బలమైన నాయకుడిని కోల్పోయిందని, వారి కుటుంబానికి ప్రభుత్వం మరియు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# లెంకలపల్లిలో అభివృద్ధి పనుల జోరు...!

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిధులతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం
ముత్యాలమ్మ గుడి నుంచి పాకగూడెం వరకు కొత్త రోడ్డు
రూ. 5 లక్షలతో పనులు ప్రారంభించిన గ్రామ ప్రజాప్రతినిధులు



**మర్రిగూడెం మండలం మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని మర్రిగూడెం మండలం లెంకలపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి..స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక సహకారంతో గ్రామానికి మంజూరైన రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు బుధవారం అట్టహాసంగా ప్రారంభోత్సవం జరిగింది..గ్రామంలోని ముత్యాలమ్మ గుడి నుండి పాకగూడెం వరకు నిర్మించనున్న ఈ రహదారి పనులను, గ్రామ సర్పంచ్ అయితగోని పద్మ-వెంకటయ్య గౌడ్ పర్యవేక్షణలో, ఉపసర్పంచ్ మేతరి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు..అభివృద్ధి పథంలో లెంకలపల్లి,ఈ సందర్భంగా గ్రామ ప్రతినిధులు మాట్లాడుతూ..నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, అందులో భాగంగానే మారుమూల గ్రామాలకు సైతం నిధులు కేటాయించి రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తున్నారని కొనియాడారు.చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామస్తుల రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోతాయని హర్షం వ్యక్తం చేశారు.నాణ్యతతో కూడిన పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన : కొమ్ము గణేష్...!

నీటి కొరత కారణంగా ఎండిపోయిన వరి రైతులకు పరిహారం అందించవలసిందిగా వినతి



**చండూరు మండలం మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం పరిధిలోని చండూరు మండలంలోని నీటి కొరత తీవ్రంగా ఉండటంతో రైతులు సాగు చేసిన వరి పంట పూర్తిగా ఎండిపోయింది. మా ప్రాంతంలో కాలువలు, చెరువులు లేకపోవడంతో వ్యవసాయం ఎక్కువగా బోర్‌బావులపైనే ఆధారపడి ఉంది..ఇటీవల భూగర్భ జలాలు తగ్గిపోవడం మరియు తగినంత వర్షపాతం లేకపోవడం వల్ల రైతులు తమ పొలాలకు సరిపడా నీరు అందించలేకపోయారు. దీని ఫలితంగా పొలాల్లో ఉన్న వరి పంట ఎండిపోయి రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను,ఎదుర్కొంటున్నారు విత్తనాలు, ఎరువులు, కూలీలకు భారీగా ఖర్చు చేసిన రైతులు ప్రస్తుతం దిగుబడి లేక తీవ్ర ఆందోళనలో ఉన్నారు,కాబట్టి, మా ప్రాంతంలోని ఎండిపోయిన పంటలను తక్షణమే పరిశీలించి, నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించవలసిందిగా సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ ప్రభుత్వంనీ డిమాండ్ చేశారు మరియు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం, ఉపశమన చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేసుకుంటున్నాము..ఈ విషయాన్ని అత్యంత ప్రాముఖ్యతతో పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని లేఖ లో పేర్కొన్నారు,కలెక్టర్ సానుకూలంగా స్పందించారు అని కొమ్ము గణేష్ తెలియజేశారు..

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిస్టిబొమ్మ దగ్ధం

బెల్లంపల్లి పట్టణ అధ్యక్షురాలు ధార కళ్యాణి ఆధ్వర్యంలో నిరసన



**బెల్లంపల్లి మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బుధవారం భారతీయ జనత పార్టీ పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో పాతబస్టాండ్ చౌరస్తలో తెలంగాణ ప్రభుత్వ దిస్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...రైతుబంధు నిలిపివేస్తాం,అది ఒక వేస్ట్ స్కీమ్ అని అవమానించిన కారణంగా బెల్లంపల్లి పట్టణంలో పాత బస్టాండ్ చౌరస్తా వద్ద ముఖ్య మంత్రి పదవిలో ఉండి రేవంత్ రెడ్డి రైతు బంధువులు నిలిపి వేస్తున్నాం అది ఒక వేస్ట్ స్కీము అంతేకాకుండా రైతులందరూ రైతుబంధు వలన తాగుబోతుల అవుతున్నారని,సంబోధించడానికి భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఇదే రేవంత్ రెడ్డి మరి మొన్న సర్పంచి ఎన్నికల ముందు లోకల్ ఎలక్షన్స్ ముందు ఇదే మాట అంటే రైతులే తగిన గుణపాఠం చెప్పేవారన్నారు. రైతులే రాజులని కొలిచే మన దేశంలో రైతులను తాగుబోతు అని సంబోధించిన రేవంత్ రెడ్డి బహిరంగంగా రైతులకి క్షమాపణ చెప్పి తీరాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల,జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్,నాయకురాలు నల్లులు సంగీత, పట్టణ కోశాధికారి సంతోష అగర్వాల్, సోషల్ మీడియా కన్వీనర్ తోటపల్లి ఓం సాయి,ఎర్రోజు శ్రీనివాస్,చింతకింది లావణ్య,సుక్క మల్లేష్,గాదే సూర్య తేజ, జంగంపల్లి సాగర్,సందీప్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన గొంగిడి



**ఆలేరు మార్చి 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన అధ్యాపకులు దూడల వెంకటేష్ పితృమూర్తి రాములు గౌడ్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బుధవారం నాడు వెంకటేష్ నివాసానికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి వెళ్లి, ఆయన పితృమూర్తి రాములు గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్ గౌడ్, నాయకులు జూకంటి ఉప్పలయ్య, ఆడేపు బాలస్వామి, కాసులబాధ శశిప్రీతం, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## ఉపాధి హామీ ఈసీనీ శాశ్వతంగా తొలగిస్తూ ఉత్తర్వులు

-కొన్ని నెలలుగా విధులకు హాజరు కాకపోవడంతో..

-ఉత్తర్వులు జారీ చేసిన డిఆర్డిఏ పిడి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మండల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఇంజనీరింగ్ కన్సల్టెంట్ (ఈసీ) గా పని చేస్తున్న ప్రశాంత్ ను ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగిస్తూ డిఆర్డిఏ పిడి సాయ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో బాలే శివాజీ చెప్పారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ఈసిగా నున్న ప్రశాంత్ అనుమతి లేకుండా దీర్ఘకాలంగా విధులకు హాజరు కాలేదన్నారు. విధులకు హాజరు కాకపోవడంతో ప్రశాంత్ కు పిడి షోకాజ్ నోటీసు జారీ చేసిన జవాబు ఇవ్వనందున విధులనుంచి సస్పెండ్ చేశారన్నారు. సస్పెన్షన్ చేసిన ప్రశాంత్ నుంచి జవాబు లేకపోవడంతో డిఆర్డిఏ పిడి శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు.

### ఉపాధి హామీ టిఏ సస్పెన్షన్

ఆర్మూర్ మండల ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ (టిఏ) రాము ను డిఆర్డిఏ పిడి సాయ గౌడ్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో బాలే శివాజీ చెప్పారు. టీఏ రాము గత నాలుగైదు నెలల నుంచి విధులకు హాజరు కావడం లేదన్నారు. అనుమతి లేకుండా విధులకు గైరాజరైన రామును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు.

## ఎర్రజొన్న వ్యాపారుల సిండికేట్ తో రైతులకు 20 కోట్ల నష్టం

-33 కు కొనుగోలు చేస్తుండడంతో..

-ఆనంద్ రెడ్డి అతని అనుచరులే కారణం..

-రైతులు తొందరపడి ఎర్ర, తెల్ల జొన్నలను సిండికేట్ లకు అమ్మ వద్దు..

-ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ చొరవచూపి సిండికేట్ ను రద్దు చేయించాలి..

-సీడ్ వ్యాపారి, బిజెపి వినాయకులు యామాద్రి భాస్కర్..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆర్మూర్ ప్రాంతంలోని ఎర్ర జొన్న రైతులకు సిండికేట్ కారణంగా రైతులకు 20 కోట్ల నష్టం జరిగిందని, ఎర్రజొన్న వ్యాపారులు ఆనంద్ రెడ్డి తో కలిసి సిండికేట్ గా మారి ఎర్రజొన్నలు, తెల్ల జొన్నలను ధర తగ్గించి కొనుగోలు చేస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారని రైతు నాయకుడు, సీడ్ వ్యాపారి యామాద్రి భాస్కర్ అన్నారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్మూర్ ప్రాంతంలో రైతులు ఎర్రజొన్న వ్యాపారులతో 30 ఏళ్ల నుంచి బై బ్యాక్ ఒప్పందం చేసుకొని పంట సాగు చేస్తారన్నారు. అలాంటిది ఈసారి వ్యవసాయ అధికారుల అండతో సీడ్ విత్తన కంపెనీల వారు సిండికేట్ గా మారారని చెప్పారు. బై బ్యాక్ ఒప్పందం లేదన్నారు. ఈ సిండికేట్ లో నలుగురైదుగురు వ్యాపారులు లేరని చెప్పారు. రైతు ద్రోహి ఆనంద్ రెడ్డి వ్యాపారులతో కలిసి సిండికేట్ గా మారి రైతుల జొన్నలకు ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారన్నారు. ఎర్ర, తెల్లజొన్న ధరలు తగ్గడానికి ఆనంద్ రెడ్డి కారణమని ఆరోపించారు. ఎర్రజొన్నలు క్వింటాలుకు రూ. 3,800లు ధర ఉండగా సిండికేట్ గా మారి రూ. 3,300లకు కొనుగోలు చేస్తున్నారని వివరించారు. ప్రతి రైతుకు క్వింటాలుకు రూ.500 చొప్పున తగ్గించి కొనుగోలు చేయడం వలన రైతులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. 4 లక్షల క్వింటాళ్ల ఎర్రజొన్నలకు కిలోకు రూ.5 తగ్గించి కొనుగోలు చేయడం వలన రైతులకు రూ.20 కోట్ల నష్టం జరుగుతుందన్నారు. ఎర్రజొన్నలు క్వింటాలుకు రూ.3,900ల ధర ఉండగా సిండికేట్ వ్యాపారులు ధర తగ్గించి రూ. 3,500కు కొనుగోలు చేస్తున్నారని వివరించారు. గతంలో తాను సిండికేట్ గ్రూప్ లో లేకపోవడంతో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డితో కలిసి అప్పాల ఆనంద్ రెడ్డి తనపై అనేక కేసులు చేయించారని వివరించారు. తన ఎర్ర జొన్నలను సీజ్ చేయించారని తాను వీటన్నింటిని ఎదుర్కొని కోర్టు ద్వారా తిరిగి జొన్నలను విడుదల చేయించుకున్నట్లు తెలిపారు. ఆనంద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఒక్కటేనని స్పష్టం చేశారు. ఎర్రజొన్న వ్యాపారులతో ప్రతి ఏడది వ్యవసాయ శాఖ అధికారులు బై బ్యాక్ ఒప్పందం చేసుకోవాలని తూతూ మంత్రంగా సమావేశాలు జరుగుతున్నారన్నారు. అధికారుల కను సన్నల్లోనే సీడ్ వ్యాపారులు సిండికేట్ గా మరి రైతులతో బై బ్యాక్ ఒప్పందం చేసుకోలేదని విమర్శించారు. రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్న రైతు నాయకులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ వినయ్ రెడ్డి లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సిండికేట్ను రద్దు చేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మహేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, కృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మోటకొండూర్ మార్చి 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్ ను బుధవారం నాడు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ కు వైద్యం కోసం వచ్చే పేదలకు అందుతున్న సేవలను పరిశీలించారు. హాస్పిటల్ కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఈ సందర్భంగా ఆయన వైద్యులను ఆదేశించారు. హాస్పటల్ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. హాస్పటల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ కి వచ్చే వారికి వైద్య పరీక్షల వివరాలను తనిఖీ చేశారు. హాస్పటల్లో ఉన్న మందుల వివరాలను పరిశీలించారు. ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు అందిస్తే, ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకోరని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సిబ్బంది, నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు...

## ఆదర్శ పాఠశాలగా మార్చటానికి కృషి చేస్తా

ప్రముఖ వ్యాపారి పబ్బ విజయ్ కుమార్ ..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 11 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ. మండల కేంద్రంలో తాను చదువుకున్న పాఠశాల అయినా దోమకొండ బాలుర పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతానని ప్రముఖ వ్యాపారి పబ్బ విజయ్ కుమార్ అన్నారు. తన సొంత డబ్బులు కోటి రూపాయలతో పాఠశాలను అధునాతనంగా మార్చటానికి కృషి చేస్తానన్నారు. కోటి రూపాయల విలువగల పనులకు తన తల్లిదండ్రులు పబ్బ రుక్కమ్మ - బలరామయ్య జ్ఞాపకార్థం ముందుకు రాగా, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధి పనులు చేయటానికి ఉత్తర్వులు రావడానికి సంతోషించారు. బుధవారం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాలక్ష్మి ప్రముఖ వ్యాపారి పబ్బ విజయ్ కుమార్ కు పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నుంచి వచ్చిన ఉత్తర్వుల ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఐరేని నర్సయ్య లు దాత విజయ్ కుమార్ ను అభినందించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ ,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, వార్డు సభ్యులు కటికే శ్రీనివాస్, అమర్నాథ్, రవి, నాయకులు పున్న లక్ష్మణ్, తీగల సుదర్శన్ గౌడ్, పబ్బ గోపాల్, , సీతారాం మధు, విద్యా కమిటీ అధ్యక్షులు, సభ్యులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్య ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 11 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని దోమకొండ గడికోట ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే కూచిపూడి ఉచిత నృత్యం శిక్షణకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర ప్రతినిధి బాబ్జి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు దోమకొండ మండలం తో పాటు పరిసర గ్రామాల చిన్నారులకు కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇచ్చేందుకు మార్చి 15వ తేదీలోగా చిన్నారుల నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ నెలలో విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున దరఖాస్తులు చేసుకున్న వారికి మే నెల నుండి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. చిన్నారిల పేర్లను దరఖాస్తు రూపంలో దోమకొండ గడికోట ట్రస్ట్ ఆనంద్ భవన్ లో నమోదు చేసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్



**ఆలేరు మార్చి 11.(అఖండభూమి న్యూస్):** ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం నాడు హైదరాబాదులోని లోక్సభ ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిసి, యాదగిరిగుట్ట లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు......

## నూతన గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి, మంత్రులు





**హైదరాబాద్ మార్చి 11. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్గా బుధవారం నాడు ప్రమాణస్వీకారం చేసిన శివప్రతాప్ శుక్లా ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి వైపు తీసుకువెళ్లేందుకు పరస్పర సహకారంతో ముందుకు సాగుదామని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## స్వామిక మహిళల స్వేచ్ఛ, హక్కులు, ఉపాధి అవకాశాలను దెబ్బతీసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు




**సంస్థాన్ నారాయణపురం మార్చి 11. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకెన ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని శ్రామిక మహిళల స్వేచ్ఛ, హక్కులు, ఉపాధి అవకాశాలను దెబ్బతీయడానికి కుట్టలు చేస్తున్నదని పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు రాచకొండ సీత ఆరోపించారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని కోర్ర తండాలో అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినోత్సవం పురస్కరించుకొని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) ఆధ్వర్యంలో వికసిత భారత్ జి రాంజీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్లను తిప్పికొట్టేందుకు శ్రామిక, పీడిత మహిళలు సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం మహిళల ఉపాధిని దెబ్బతీయడానికి వీబిజీ రాంజీ పథకాన్ని తీసుకువచ్చారని చెప్పారు. ఈ పథకం అమలుమూలంగా దేశంలోని లక్షలాది మంది మహిళలు ఉపాధిని కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు తమ ఉపాధి కోసం కేంద్ర ప్రభుత్వ విధానాలను తిట్టుకొట్టాలని సూచించారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని పాలక పార్టీలు ఒక వేడుకగా జరుపుకుంటున్నాయని ఆరోపించారు. మహిళల స్వేచ్ఛ, కనీస హక్కులు, సమానత్వాన్ని హరింపజేస్తూ, జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లను అమలు చేయలేని, పోరాడలేని పాలక పార్టీలు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకునే నైతిక హక్కు ఉందా అని ఈ సందర్భంగా ఆమె ప్రశ్నించారు. రోజురోజుకు మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు, హత్యలు, పసి పిల్లలను, తల్లిదండ్రులను గుడిలోకి వస్తున్నారని కారణంతో ఐదు నెలల పసిపాపను నేలకేసి కొట్టి చంపడాన్ని ఏమని చెప్పాలో పాలక ప్రభుత్వాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలకు మాత్రం రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల హక్కుల కోసం రాజకీయాలకు అతీతంగా మహిళలు సంగటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు కోర్ర సుశీల, మండల నాయకురాలు కవిత, సోన, లక్ష్మి, చిన్న సోన, గమ్మ, రమావత్ హాస్య, కోర్ర సుగుణ, తదితరులు పాల్గొన్నారు....

## అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకట నర్సు డిమాండ్....




**రామన్నపేట మార్చి 11. (అఖండభూమి న్యూస్):** చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న చేనేత కార్మికులను ప్రభుత్వం అన్ని రంగాలలో ఆదుకునేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు డిమాండ్ చేశారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని ఎల్లంకి చెందిన చేనేత కార్మికుడు బాలరాజు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న ఆయన హుటాహుటిన బాలరాజు నివాసానికి వెళ్లి, బాలరాజు పార్థివ దేహాన్ని సందర్శించి, భౌతిక దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వృత్తిలో కూటగడవక అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్న మిర్యాల బాలరాజు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నోలురంగుల ధరలు పెరిగి, నేసిన బట్టలు అమ్మకాలు లేక, పొద్దంతా పనిచేసిన పూట గడవక అప్పులపలై చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల ఆత్మహత్యలకు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకటనలకు మాత్రమే పరిమితం అయ్యాయని ఆరోపించారు. చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా పథకాలు సంవత్సరం నర అవుతున్న నేటికీ ప్రభుత్వాలు అమలు చేయకపోవడం వలన చేనేత కార్మికుల కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందని అన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు ఏళ్లు గడిచిన ఎక్స్గ్రేషియా అందకపోవడం పాలక ప్రభుత్వాలకు చేనేత కార్మికులపై ఉన్న శ్రద్ధ, బాధ్యత చెప్పకనే చెప్పినట్లుగా ఉందని అన్నారు. చేనేత కార్మికుల ఆత్మహత్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు ముషం సత్యనారాయణ, శ్రీనివాస్, ఎలగందుల అంబదాసు, కూరపాటి బిక్షపతి, ముషం చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు....

## ప్రతి ఇంట్లో ఉండాల్సిన 10 అమూల్యమైన ఆయుర్వేద మూలికలు...!

**చండూరు న్యూస్ మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** ఇప్పుడేమో చిన్న సమస్య వచ్చినా వెంటనే హాస్పిటల్కు పరుగెత్తుతున్నాం,కానీ పాత రోజుల్లో మాత్రం అత్యవసర పరిస్థితి తప్ప డాక్టర్ దగ్గరకు వెళ్ళేవారు కాదు..ఎందుకంటే అప్పట్లో ఇంట్లో ఉన్న పెద్దవాళ్లు, తల్లులు, గృహిణులు సహజమైన ఆయుర్వేద మూలికలతో చిన్న చిన్న అనారోగ్యాలను సులభంగా తగ్గించేవారు..




**1.అశ్వగంధ**

అశ్వగంధ శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది..పురుషుల్లో శృంగార సామర్థ్యాన్ని పెంచుతుంది. ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది. ఇది చూర్ణం, ట్యాబ్లెట్ల రూపంలో లభిస్తుంది..

**2.వాము**

వాము గింజలు మన వంట ఇంట్లోనే ఉంటాయి..ఇవి జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. గ్యాస్, అసిడిటీ, వాంతికి వచ్చినట్లు ఉండడం, వికారం తగ్గుతాయి. వాము గింజలను నేరుగా ఒక టీస్పూన్ మోతాదులో నమిలి మింగవచ్చు. లేదా నీటిలో వేసి మరిగించి డికాషన్ను తాగవచ్చు..

**3.బ్రహ్మి**

ఇది పొడి, ట్యాబ్లెట్ల రూపంలో లభిస్తుంది..చిన్నారుల్లో జ్ఞాపకశక్తిని పెంచుతుంది. నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది..

**4.యాలకులు...!**

యాలకులు కూడా మన వంట ఇంట్లోనే ఉంటాయి. వీటితో బాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది..

**5.జీలకర్ర**

అధిక బరువును తగ్గించడంలో జీలకర్ర బాగా పనిచేస్తుంది. అలాగే జీర్ణ సమస్యలు ఉండవు..షుగర్ లెవల్స్, బీపీ తగ్గుతాయి. ఇవి కూడా మన కిచెన్లోనే ఉంటాయి. జీలకర్రను కషాయం చేసి తాగితే మంచిది..

**6.తులసి...!**

తులసి మొక్క మన ఇంటి చుట్టు పక్కల పెరుగుతుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దగ్గు, జలుబు వంటి శ్వాస కోశ సమస్యలను తగ్గిస్తుంది. వికారం, జీర్ణ సమస్యలు, అసిడిటీ తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. తులసి ఆకుల రసాన్ని రోజూ తీసుకోవచ్చు..

**7.వేప...!**

వేప చెట్లు కూడా మన ఇంటి చుట్టు పక్కలే పెరుగుతాయి. వీటి ఆకులను తింటుంటే జీర్ణ సమస్యలు తగ్గుతాయి..షుగర్, కొలెస్ట్రాల్ అదుపులోకి వస్తాయి. వేప ఆకులను నీడలో ఎండబెట్టి పొడి చేసి కూడా వాడవచ్చు..

**8.పసుపు...!**


ఇది మనందరి ఇళ్లలోనూ ఉంటుంది. దీన్ని నీటిలో వేసి మరిగించి డికాషన్ రూపంలో తీసుకోవచ్చు..లేదా వేడి పాలలో కలిపి తీసుకోవచ్చు. పసుపు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. షుగర్ లెవల్స్ ను తగ్గిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. నొప్పులు, వాపులు తగ్గుతాయి..

**9.అతి మధురం...!**

ఇది చూర్ణం రూపంలో లభిస్తుంది. అజీర్ణం, వాపులు, జీర్ణాశయ అల్సర్లు, చర్మంపై దద్దుర్లను, వాపులను తగ్గిస్తుంది. దీన్ని నెయ్యి, తేనె, వేడినీళ్లతో కలిపి తీసుకోవచ్చు..

**10.అల్లం...!**

ఇది కూడా మనందరి ఇళ్లలో ఉంటుంది. అల్లం రసంను సేవించవచ్చు. లేదా అల్లం వేసి మరిగించిన నీటిని తాగవచ్చు. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది..జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. వికారం, వాంతులు తగ్గుతాయి..ఇటువంటి మరెన్నో ఆరోగ్య ఆయుర్వేద వనమూలికలు ఆరోగ్య విశిష్టతలు తెలుసుకోవాలి...



## షాపులో బంగారం దొంగిలించబోయిన వ్యక్తి అరెస్టు

**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి ,మార్చి 11, అఖండ భూమి న్యూస్)** బంగారం కొనుగోలు చేస్తానని చెప్పి మోసం చేసి పారిపోతున్న వ్యక్తిని అరెస్టు చేసిన సంఘటన మండల కేంద్రమైన చెరుకుపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. బాపట్ల కు చెందిన కుంచెల సంజీవరెడ్డి గ్రామంలోని దేవి లక్ష్మీ జ్యువెలర్స్ షాపుకు వచ్చి బంగారపు పోగులు కొనుగోలు చేస్తానని షాపు యజమాని బిట్రా రవికుమార్ కు తెలిపాడు. దీంతో రవికుమార్ బంగారపు పోగులు చూపించగా నిందితుడు సంజీవరెడ్డి బేరమాడుతున్నట్లు నటిస్తూ లక్ష 30 వేల రూపాయలకు పైగా ఖరీదు చేసే బంగారపు పోగులు తీసుకొని పరార్ అయ్యేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన షాపు యజమాని రవికుమార్ చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. సమాచారం చేసుకునే ఎస్ఐ టి అనిల్ కుమార్ సిబ్బందితో షాపు వద్దకు వచ్చి నిందితుడు కుంచెల సంజీవరెడ్డిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ టి అనిల్ కుమార్ తెలిపారు.

అఖండ భూమి

గురువారం 12-03-2026

## ఇర్రిపాక లో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** మెట్రో ఉదయం ప్రతినిధి జగంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ బుధవారం జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉంటుందా లేదా అని విద్యార్థిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లోని రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సున్నితంగా హెచ్చరించారు. వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థులను ఎక్కువ శాతం ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ తీసుకునే విధంగా ర్యాలీలు చేపట్టి తల్లిదండ్రులలో చైతన్యం తీసుకురావాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి అవసరమైతే నేను కూడా ఇంటింటికి తిరుగుతానని ఆయన ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా ఫ్యాన్లు, పాఠశాలలకు రంగులు, మైనర్ రిపేర్సు చేయించడం జరుగుతుందని, విద్యార్థిని విద్యార్థులకు ఆర్వో ప్లాంట్ ద్వారా శుద్ధిచేసిన మంచినీళ్లు కూడా అందిస్తామని ఆయన తెలియజేశారు.

## రాజపుడిలో 14 సంవత్సరాలు నిండిన బాలికల కు గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్ పి వి, టికా ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 సంవత్సరాల నిండిన బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఉచితంగా అందజేస్తున్న హెచ్‌పీవీ టీకా పంపిణీని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై హెచ్ పీవీ, టి కా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన బాలికలు ఈ టీకా వేసుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చని తెలిపారు ? ఈ టీకా అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా అందిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం 'స్వస్థ నారి' కార్యక్రమంలో భాగంగా ఈ వ్యాక్సినేషన్ చేపడుతోంది. ఈ టీకా 80% కంటే ఎక్కువ ప్రభావవంతంగా పనిచేస్తుందని శాస్త్రీయంగా నిరూపితమైంది అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖ బుల్లి రాజు, రాజపూడి సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి బుల్లెబ్బి, సర్పంచ్ బూసాల విష్ణు, రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

మంప ఎస్ఐ సేదరి శ్రీనివాసరావు




**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** వాహనదారులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని ముంప ఎస్సై సిదరి శ్రీనివాసరావు అన్నారు బుధవారం మండలంలో చీడి పాలెం జంక్షన్ లో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాలకు సంబంధించి అన్ని రికార్డులతో ప్రయాణించాలని సూచించారు అనంతరం వాహనదారులతో మాట్లాడుతూ బైకులపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణాలు కొనసాగించాలని ఆయన అన్నారు. మితిమీరిన వేగంతో వెళ్లి ప్రాణాలపై తెచ్చుకోవద్దని సూచించారు. తాము వాహన తనిఖీలు చేపట్టే ఫైన్లు కోసం కాదని ప్రయాణికుల భద్రత రీత్యా ఈ తనిఖీలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సీ.సీ కెమెరాలతో బ్రాహ్మణకొట్కూరులో భద్రత కట్టుదిట్టం..!!



**నందికొట్కూరు మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడానికి నాలుగు సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు బ్రాహ్మణకొట్కూరు ఎస్సై మణికంఠ తెలిపారు.గ్రామంలోని ప్రధాన రహదారులు మరియు కూడళ్ల వద్ద ఈ సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా గ్రామంలో జరిగే ప్రతి కార్యకలాపం పర్యవేక్షణలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.సీ.సీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలను ముందుగానే గుర్తించి అరికట్టేందుకు పోలీసులకు సహాయపడుతుందని తెలిపారు.గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకున్నామని చెప్పారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరించి గ్రామంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ముందుకు రావాలని,అనుమానాస్పద వ్యక్తులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై మణికంఠ సూచించారు.

## రెవెన్యూ సేవలపై అవగాహన.



**జి.మాడుగుల, మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని పెదలోచలి, సొలభం పంచాయతీల్లో గతంలో వివిధ సమస్యలపై అర్జీలు ఇచ్చిన అర్జిదారులతో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిష్కరించిన అర్జీల గురించి వివరించడంతో పాటు, పరిష్కారం చేయలేని వాటి కారణాలను అర్జిదారులకు తెలియజేశారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా ప్రతి సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించే 'మీ కోసం-- పి జీ ఆర్ ఎస్ కార్యక్రమంలో అర్జీలు సమర్పించాలని సూచించినట్లు తహసీల్దార్ రాజ్‌కుమార్ తెలిపారు.

## ఐదేళ్ల జగన్ విధ్వంసం నుంచి ప్రజల్ని, రాష్ట్రాన్ని చంద్రబాబు వికాసం దిశగా నడిపిస్తున్నారు : ప్రత్తిపాటి

అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడుల ఆకర్షణలో జాతీయస్థాయిలో ఏపీ ప్రతిష్ఠ పెంచారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయి.. తాము ప్రశాంతంగా ఉన్నామని ప్రజలే అంటున్నారు.

కొండవీడు అభివృద్ధి, మైనారిటీ బాలికల పాఠశాల నిర్మాణం, ఎత్తిపోతల పథకాల నిర్వహణ సహా పలు అంశాలపై ముఖ్యమంత్రితో మాట్లాడాను.

ఏడాది, రెండేళ్లలో ప్రాధాన్యతాక్రమంలో అన్నీ పూర్తిచేద్దామని సీఎం భరోసా ఇచ్చారు.

సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీచేసి, మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





ఎత్తిపోతల పథకాలపై సీఎంతో మాట్లాడాను...

**చిలకలూరిపేట మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** జగన్ ఐదేళ్ల విధ్వంసం నుంచి ప్రజలను, రాష్ట్రాన్ని గట్టెక్కించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, జాతీయస్థాయిలో ఏపీ ప్రతిష్ఠ పెంచడంతో పాటు, రాష్ట్రప్రజలకు ధైర్యం, నమ్మకం కల్పించారని, కూటమిప్రభుత్వంలో ప్రజలు ప్రశాంతంగా, సంతోషంగా గుండెలపై చేయి వేసుకొని నిశ్చింతగా ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో 44 మంది లబ్ధిదారులకు రూ. రూ.30.39 లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ వైద్యసేవలు కాకుండా ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా రూ.14.50 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం అర్హులకు అందచేసినట్లు ప్రత్తిపాటి చెప్పారు.

**జగన్ విధ్వంసం నుంచి ప్రజల్ని రాష్ట్రాన్ని చంద్రబాబు గట్టెక్కించారు**

పనిచేసే ప్రభుత్వం ఉంటే ప్రజలకు ఎలాంటి కష్టాలు రావనేందుకు ఇదే నిదర్శనమన్న ప్రత్తిపాటి, గత ఐదేళ్లలో ప్రజలు బిక్కుబిక్కుమంటూ భయంగా జీవించారని, జగన్ విధ్వంసం నుంచి ప్రజల్ని, రాష్ట్రాన్ని గట్టెక్కించిన చంద్రబాబు, వారికి ధైర్యాన్నిచ్చి, తానున్నాను అనే నమ్మకం, భరోసా కల్పించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. 20 నెలల్లోనే రాష్ట్రాన్ని వికాసం దిశగా, తిరుగులేని ప్రగతి వైపుగా నడిపిస్తున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమంతో పాటు, పెట్టుబడుల ఆకర్షణలో ఏపీకి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ లకే దక్కుతుందన్నారు. కూటమిప్రభుత్వంలో తాము నిర్భయంగా ఉన్నామని, రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగున్నాయని ప్రజలే చెబుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు.

మంగళవారం ముఖ్యమంత్రితో జరిగిన పల్నాడు జిల్లా అభివృద్ధి సమావేశంలో పలు నియోజకవర్గ అభివృద్ధి అంశాలు సీఎం దృష్టికి తీసుకెళ్లినట్టు ప్రత్తిపాటి చెప్పారు. కొండవీడు అభివృద్ధి, మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం, ఎత్తిపోతల పథకాల నిర్వహణ, ప్రధాన లింకురోడ్ల నిర్మాణం సహా, పలు సమస్యలను ముఖ్యమంత్రికి విన్నవించగా, వచ్చే ఏడాది..రెండేళ్లలో అన్నీ ప్రాధాన్యతాక్రమంలో పూర్తిచేద్దామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చినట్టు ప్రత్తిపాటి తెలియచేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు గంజి శ్రీనివాసరావు, బేరింగ్ మౌలాలి, అజారుద్దీన్, తుపాకుల అప్పారావు, మస్తాన్ వలి, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగశీతో బోయ.బాలన్న మృతి..!! ఆయన పార్థివ దేహానికి పలువురు ఘన నివాళులు..!!

సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు పిక్కిలి.వెంకటేశ్వర్లు..!!

బజాజ్ మోటార్స్ షోరూం అధినేత..ఎం.రంగస్వామి...!!




**నందికొట్కూరు మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలో బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డినగర్ లో బోయ.బాలన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు మరియు బజాజ్ మోటార్స్ అధినేత ఎం.రంగస్వామి కలిసి పార్థివ దేహానికి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ నల్లబోతుల.బోయ బాలన్న భార్య పార్వతమ్మ వీరికి గతంలో ఇద్దరు సంతానం ఉన్న చిన్న వయసులోనే మరణించారని భార్యాభర్త ఇద్దరే జీవనం సాగిస్తూ.పట్టణంలో వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే వారన్నారు.మున్సిపాలిటీ పట్టణంలో ఉపాధి పనులు లేకపోవడంతో వేసవికాలంలో గుంటూరు ఇతర ప్రాంతాలకు వరుసలు వెళ్లేవారని ఈ మధ్యకాలంలో ఆరోగ్యం సహకరించకపోవడంతో అనారోగశీతో మృతి చెందడం జరిగింది అన్నారు.ఇలాంటి నిరుపేద కుటుంబాలకు పట్టణ ప్రాంతాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ పేదలు చనిపోతే వైకుంఠ రతం ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో వాటి ఖర్చులను పేదలే భరిస్తున్నారని దీనికి తోడు మట్టి స్మశానంలో ఖర్చులు రూ5.000 వేల ఖర్చు అవుతుందని కనీసం చనిపోయిన స్థితిలో ఆ కుటుంబంలో పదివేల రూపాయలకు కూడా లేని పరిస్థితిని ఉంది అన్నారు.దీనికి తోడు 60 సంవత్సరాలు దాటిన వృద్ధుడు కావడంతో ఆయన చనిపోయిన తర్వాత ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పింఛను ఈనెల ఇచ్చే పరిస్థితి లేదన్నారు.దీంతో ఆర్థిక భారంతో అలాంటి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ మానసికక్షోభకు గురి అవుతున్నారని,ఇలాంటి సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాప్య వితంతువు వికలాంగులు ఎవరైనా పింఛన్దారులు చనిపోతే ఆ కుటుంబానికి మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వీటితోపాటు మునిసిపాలిటీ నిధుల ద్వారా వైకుంఠ రథశీ ఏర్పాటు చేసి మున్సిపాలిటీ ద్వారా అంత్యక్రియలుచేసి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బజాజ్ మోటార్స్ అధినేత అల్లారి.రంగస్వామి,హమాలి,స్వాములు,బిసన్న,సుబ్బమ్మ లింగాల.శ్రీనివాసులు,బి.మధునాయుడు,ఈడిగ. లక్ష్మీదేవి,శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు ప్లాంక్స్ పంపిణీ

దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి డివిడి ప్రసాదు





**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా 10వ తరగతి చదివే గిరిజన విద్యార్థులకు ప్లాంక్ లు అందివ్వడం అభినందనీయమని అల్లూరి జిల్లా బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి జుర్ర గౌరీ పార్వతి అన్నారు. బుధవారం కొయ్యూరు మండలం శరబన్నపాలెం బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల 26 మంది, పీ మాకవరం బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న బాలికలు 54 మంది టెన్త్ విద్యార్థులకు ప్లాంకులు అందజేశారు . ఈ సందర్భంగా గౌరీ పార్వతి మాట్లాడుతూ గురువులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జాతికి వన్నె తెచ్చేలా కృషి చేయాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేందుకు 10వ తరగతి కీలకమని పరీక్షల్లో మంచి మార్పులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి డివిడి ప్రసాదు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సంపరిశివకుమార్, దానధర్మ ఛార్జ్ మహిళా కన్వీనర్ నడిగట్ల ఉమా ప్రియ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ లో చలి సింహాచలం బూత్ కమిటీ అధ్యక్షులు రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు కిరణ్ రమేష్ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు

## బైబిల్ శిక్షణ ముగించుకున్న సేవకులకు జరిగిన గ్రాడ్యుయేషన్






**దోర్నాల మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల సుందరయ్య కాలనీ లోని పిపిటి చర్చ్ ఆఫ్ ప్రేయర్ సంఘ కాపరి బుట్టి పాల్ స్పర్జన్ ఆధ్వర్యంలో ఎఫ్ డి యమ్ కుటుంబ శిష్యత్వపు పరిచర్య డివిఎస్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్ విజయవంతంగా జరిగింది. అంబాసిడర్ ఫ్యామిలీ డిసైబుల్షిప్ మినిస్ట్రీస్ హైదరాబాద్ రెవరెండ్ డాక్టర్ జార్జ్ పసపల గారు దైవ సందేశం అందిస్తూ వేదాంత విద్యను అభ్యసించినవారు సంఘములో బోధించవలసిన ఏడు అంశములు గూర్చి వివరించి శిక్షణ ముగించుకొనిన సేవకులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ బహుకరించడం జరిగింది. క్రైస్ట్ చర్చ్ సంఘ కాపరి దైవజనులు బి యన్ అగస్టిన్ గారు మాట్లాడుతూ దేవునికి ఇష్టమైన భక్తి విధానంలో సేవ చేయాలని ప్రబోధిస్తూ గ్రాడ్యుయేషన్ పొందిన వారిని ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల పాస్టర్స్ మరియు ఇవాంజెలిస్ట్స్ గౌరవ అధ్యక్షులు సింగ ఏసుదానం ట్రెజరర్ రెవరెండ్ ఎలకపాటి రంజిత్ రాజ్ జాయింట్ సెక్రటరీ బరిగల జాన్ ప్రసాద్ రావు, పాస్టర్ సింగా ఏసన్న మరియు 30 మంది సేవకులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకు సీపీఐ




**యర్రగొండపాలెం మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకు సీపీఐ కార్యక్రమం రెండవ రోజు నిర్వహిస్తున్నామని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు గడప గడపకు సీపీఐ కార్యక్రమం లో విరాళాలు ఇచ్చి సహకరించాలని తెలిపారు. నూతన మార్కాపురం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చి జిల్లా సమగ్రాభివృద్ధికి 10వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలన్నారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి జులై 1 నాటికి నీరు ఇవ్వాలన్నారు. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ముంపు బాధితులకు ఆర్ ఢ ఆర్ ప్యాకేజీని వెంటనే పరిష్కరించాలన్నారు. నూతన మార్కాపురం జిల్లాను పూర్తిస్థాయి అధికారులను నియమించి పాలనను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ యర్రగొండపాలెం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ యర్రగొండపాలెం మండల పార్టీ కార్యదర్శి ఎం సాంబశివరావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు నక్కా తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించిన మూది నారాయణస్వామి



**ఏలేశ్వరం, మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** ఆడపిల్లలు భవిష్యత్తులో ఎటువంటి క్యాన్సర్ బారినపడకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన హెచ్ పి వి వాక్సినేషన్ ను ఏలేశ్వరంలో దాకమర్రి లోవరాజు కమ్యూనిటీ హాల్లో డిప్యూటీ డిఎంహెచ్వో ప్రశాంతి సమక్షంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ మూది నారాయణ స్వామి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మూది నారాయణ స్వామి మాట్లాడుతూ ఆడపిల్లల్లో క్యాన్సర్ ముప్పును తప్పించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్ పి వి టీకాల పంపిణీ చేస్తుందన్నారు.దీని వల్ల భవిష్యత్తులో వారు క్యాన్సర్ బారిన పడకుండా ఉండేదుకు సహకరిస్తుందన్నారు.ప్రతీ ఒక్కరూ ఈ వాక్సినేషన్ చేయించుకోవాలని,ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిలర్లు ఎండగుడి నాగబాబు,కోణాల వెంకటరమణ,పెంద్ర శ్రీను,రాయుడు చిన్నా, మామిడి లలిత,శంఖాని బాబ్జి,కోరాడ కృష్ణమోహన్,ఆసుపత్రి సిబ్బంది మణికుమార్,ఎస్వి రమణ,ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# దళిత పేదరైతులను మోసం చేసిన వీఆర్వో నాగేంద్రను విధుల నుండి తొలగించాలి

### ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ డిమాండ్





**తుగ్గలి మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన తుగ్గలి గ్రామంలో గతంలో విధులు నిర్వహించి,ప్రస్తుతం రాతన విఆర్వో గా పని చేస్తున్న వీఆర్వో నాగేంద్ర పేద దళితులను మోసం చేసినందుకు అతనిపై కఠిన చర్యలు తీసుకుని వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు పట్టణంలోని కలెక్టర్ కార్యాలయము నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ నూర్ కమర్ కి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనందబాబు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఏ. కృష్ణ, జిల్లా నాయకులు ఆంజనేయులు లతో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుగ్గలి గ్రామంలో నిరుపేద రైతులకు సుమారు 350 మంది దగ్గర ఒక్కొక్కరి నుండి రూ.60 వేల నుండి రూ.1 లక్ష వరకు వసూలు చేసి వారికి భూమి చూపించకుండా డి పట్టా పాస్ బుక్ ఇవ్వడం జరిగినది. అయితే డబ్బులు తీసుకున్న తర్వాత భూమి చూపించకుండా కేవలం పాస్‌బుక్ మాత్రమే ఇచ్చాడని ఆరోపించారు. తుగ్గలి కి చెందిన రైతు ఎన్. బెన్నీ తన భార్య మనీ కుమారి పేరుపై సర్వే నంబర్ 344 బి8లో 2.01 ఎకరాల భూమికి పట్టాదార్ పాస్‌బుక్ ఇచ్చినట్లు తెలిపారు. 2023లో జరిగిన రీ-సర్వే సమయంలో భూమి చూపించాలని అడిగితే "చూపిస్తాను" అంటూ లేనిపోని మాటలు చెబుతూ కాలం వెలదీశారని అన్నారు. డి పట్టా

పాస్‌బుక్ ఆధారంగా తుగ్గలి లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు లో ఒక్కొక్కరికి రూ.40 వేల నుండి రూ.80 వేల వరకు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అయితే తరువాత బ్యాంకు అధికారులు భూమి ఆన్లైన్లో లేదని, భూమిపై తీసుకున్న అప్పు కట్టాలని ఒత్తిడి చేయడంతో ఆ బాధితుడు వీఆర్వో నాగేంద్రనుకలిసిభూమి చూపించాలని అడిగినప్పుడు "మీ ఇష్టం వచ్చిన పని చేసుకోండి, చూపించే ప్రశ్న లేదు" అంటూ గద్దించినట్లు వారు ఆరోపించారు. పేద రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆశ చూపి మోసం చేసిన నాగేంద్రపై పీడీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుని ఉద్యోగం నుండి తొలగించాలని వారు జాయింట్ కలెక్టర్‌ను కోరారు. ఇలాంటి ఘటనలు మరలా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై స్పందించిన జాయింట్ కలెక్టర్ వీఆర్వోపై సమగ్ర విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్పీవీ టీకా రక్షణ కవచం

### టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్



**శంఖవరం. మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సంక్షేమం, ఆరోగ్య రక్షణే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ప్రత్తిపాడునియోజకవర్గానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్అన్నారు. శంఖవరం మండలంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో14 ఏళ్ల వయస్సు గల బాలికలకు గర్భాశయ క్యాన్సర్ను నివారించే హెచ్పీవీ(హ్యూం) టీకా కార్యక్రమాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. భవిష్యత్తులో ఆడబిడ్డలు గర్భాశయక్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తగాకేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా హెచ్పీవీ టీకాలనుఅందిస్తున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా బాలికలుఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగానిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తమ కుమార్తెలఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, 14 ఏళ్ల బాలికలు తప్పనిసరిగా ఈటీకా తీసుకునేలా తల్లిదండ్రులు ముందుకు రావాలని ఆయన కోరారు.ఆరోగ్యకరమైన మహిళలు ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణంసాధ్యమవుతుందని ఆయన అన్నారు. మండల వైద్యాధికారి డాక్టర్ ఎస్.ఎస్.రాజీవ్ కుమార్ మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ను నివారించడానికి హెచ్పీవీ టీకా ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ టీకా బాలికలకు రోగనిరోధక శక్తిని పెంచి భవిష్యత్తులో వచ్చే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది బాలికలకు టీకాలు వేసి, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బుర్ర వాసు, జట్ల శ్రీనివాస్, ఆరోగ్య శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడి వద్దు ప్రశాంతంగా పరీక్షలు రాయండి.

### జిల్లా విద్యాశాఖ అధికారి రామకృష్ణారావు



**కొయ్యూరు, అల్లూరి జిల్లా మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** 10వ తరగతి పరీక్షలు రాసే విధ్యార్థులు ఎటువంటి వత్తిడికి గురికావద్దని ప్రశాంతంగా రాయాలని అల్లూరి జిల్లా డి ఈ ఓ కె .రామకృష్ణారావు ధైర్యం నింపారు. మరో ఐదు రోజుల్లో పదో తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో బుధవారం కొయ్యూరు మండలం బాలారం హై స్కూల్ ను డి ఈ ఓ రామకృష్ణారావు సందర్శించారు. ఇక్కడ పాఠశాలలో పరిస్థితి పై అన్నీ తరగతులను పరిశీలించారు. అనంతరం ఇక్కడ నుంచి పబ్లిక్ పరీక్షలకు వెళుతున్న 21 మంది విద్యార్థులతో ముచ్చటించి ఆల్ ధి బెస్ట్ తెలిపారు. బాలారం లో ఉన్న ప్రేమేరీ స్కూల్ లో 3,4,5 తరగతులను స్థానిక హై స్కూల్ కి తరలించడంతో ఇక్కడ ఉన్న పాఠశాల పరిస్థితి పై స్థానికంగా ఆందోళన వ్యక్తం చేస్తూ ఉన్న పెద్దలు మంత్రి ప్రగడ వెంకట రమణమూర్తి ఇటీవల స్పందనలో కలెక్టర్ కు పిర్యాదు చేసిన నేపథ్యంలో డి ఈ ఓ ఆ పాఠశాలలో విధ్యార్థులు తల్లిదండ్రులుతో సమావేశం అయ్యారు. గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు తెలిపిన వాటిపై వచ్చే విధ్యా సంవత్సరం నుంచి పాత స్కూల్ ఉండేటట్లే కొనసాగిస్తామని డి ఈ ఓ రామకృష్ణారావు హామీ ఇచ్చారు. ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్న గింజర్తి, చింతలపూడి ప్రాథమిక పాఠశాలను తిరిగి ఇక్కడ స్కూల్స్ ను అక్కడే ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామాల్లో పిల్లల తల్లిదండ్రులు కు తెలిపారు. ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్టు డి ఈ ఓ కే. రామకృష్ణరావు తెలిపారు. డి ఈ ఓ పర్యటనలో కొయ్యూరు ఎం ఈ ఓ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లకు తగు సలహాలు,సూచనలు ఇచ్చిన...!!

### నందికొట్కూరు సహాయ వ్యవసాయ సంచాలకులు యం.గిరీష్....!!



**నందికొట్కూరు మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు వ్యవసాయ ఇంటిగ్రేటెడ్ టెస్టింగ్ ల్యాబ్ నందు సహాయ వ్యవసాయ సంచాలకులు యం.గిరీష్,ఏ.వో అధికారుల సమక్షంలో డైరీలను ఆవిష్కరించారు.వ్యవసాయ అధికారి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ పంట నమోదు లో రైతులు జాబితాను పరిశీలించి రైతు పేరు,విస్తీర్ణం,పంట,నీటి వసతి ఇతర ఏమైన పొరపాట్లు ఉంటే గ్రీవెన్స్ రూపంలో ఈ నెల 14 వ తేదీలోపు అర్జీ అందజేసి రైతు సేవ కేంద్రం సిబ్బందికి తెలియజేసి సరిచేసుకోవాలి.అలాగే మీ గ్రామంలోని రైతు సేవ కేంద్రం నందు రైతువేలి ముద్రలు (రైతు కే.వై.సి) తప్పకుండా వేయాలి.వేలి ముద్రలు వేసిన రైతులకు మాత్రమే కందులు,శనగ పంటలు కొనుగోలు మరియు ఇతర ప్రభుత్వ పథకాలుపొందుతారు.మార్పులు చేర్పులు తర్వాత ఈనెల14 వ తారీఖున ప్రచురించే తుది జాబితాల్లో ఎటు వంటి సవరణలు చేయడం కుదరదు కావున రైతులందరూ తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా రైతు సోదరులకు తెలియజేయాలని వ్యవసాయ అధికారులు అగ్రికల్చర్ అసిస్టెంట్లను వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు వ్యవసాయ అధికారిఏ.ఓ షేక్షావలి,మిడుతూరు ఏ.వో.పీరు నాయక్,పగిడ్యాలఏ.వోమురళి తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం...కేసు నమోదు...!!



**నందికొట్కూరు మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** మిడుతూరు మండల పరిధిలోని పీరు సాహెబ్ పేట గ్రామానికి చెందిన షేక్.ఖాదర్ భాష అనే యువకుడు అదృశ్యమైనట్లు తల్లి షేక్.హసీనా తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు షేక్.హసీనా పెద్ద కుమారుడు ఖాదర్ బాషా మంగళవారం ఉదయం ఇంటిలోఎవరు లేని సమయంలో ఇంటి నుండి వెళ్లిపోయాడని బంధువుల వద్ద విచారించి తల్లి షేక్ హసీనా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ ఓబులేసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

## కృష్ణదేవిపేటలో జనసేన ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమం


### -ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన అప్పన ఎన్ఎస్‌జి దొరబాబు



**గొలుగొండ మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలో జనసేన పార్టీ ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అప్పన ఎన్ఎస్‌జి దొరబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ పార్టీ ప్రెసిడెంట్ అద్దేపల్లి గణేష్, పాత కృష్ణదేవిపేట ఉప సర్పంచ్ సహదేవుడు, పార్టీ నాయకులు శివ, చిన్ని సుబ్బారావు, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ ఎక్కువ మంది సభ్యత్వాలు తీసుకోవడం ద్వారా పార్టీ బలం మరింత పెరుగుతుందని తెలిపారు. అలాగే పార్టీ తరఫున కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా, వైకల్యం ఏర్పడినప్పుడు రూ.2.5 లక్షల సహాయం అందిస్తామని చెప్పారు. సభ్యత్వాలు ఎక్కువగా ఉండటం వల్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీకి ప్రాధాన్యత పెరిగి ఎక్కువ సీట్లు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన స్థానిక జనసైనికులకు దొరబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## గొలుగొండ పిహెచ్సి వద్ద విద్యార్థినులకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం

### -ప్రాణాంతక వ్యాధుల నివారణకు వ్యాక్సినేషన్ కీలకం -- డా.శ్యామ్ కుమార్



**గొలుగొండ మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థినులకు హెచ్‌పీవీ (హ్యూం) వ్యాక్సినేషన్ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. వైద్య అధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు వ్యాక్సిన్ వేయడంతో పాటు దాని ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ప్రాణాంతక వ్యాధుల నివారణకు వ్యాక్సినేషన్ రక్షణ కవచంలా పనిచేస్తుందని, ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, చోద్యం కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ చిటికెల సాంబమూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అలాగే గొలుగొండ సర్పంచ్ కసిపల్లి అప్పారావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పులేటకుర్తి రమేష్, వైస్ ఎంపీపీ జక్కు నాగమణి, మాజీ సర్పంచ్ పారెపల్లి నాగేశ్వరరావు, జనసేన పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, గండేపల్లి రాము మరియు ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. ఆరోగ్య కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు కలిసి పాల్గొనడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్సై దేవకుమార్ ను కలిసిన టీడీపీ మైనారిటీ నాయకులు డాక్టర్ షేక్.ఇస్మాయిల్



**యర్రగొండపాలెం మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన దేవ కుమార్ ను బుధవారం టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకులు,ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్.ఇస్మాయిల్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు.శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్.ఇస్మాయిల్ ట్రాఫిక్ సమస్యపై సమస్యలపై వచ్చిన ప్రజలకు సమన్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చోటు, సత్తార్ ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి

### ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా డా. అన్నా మణికంఠ సురేష్ సూచనలు ..



**పుల్లల చెరువు మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** కిడ్నీ ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించుకోవడం అత్యంత అవసరమని వినుకొండలోని సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కిడ్నీ వైద్య నిపుణుడు డా. అన్నా మణికంఠ సురేష్ తెలిపారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలో రక్తాన్ని శుద్ధి చేసి వ్యర్థ పదార్థాలను మూత్రం ద్వారా బయటకు పంపించే ముఖ్యమైన అవయవాలు కిడ్నీలు అని చెప్పారు. రక్తపోటు నియంత్రణలో ఉంచడం, శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడడంలో కూడా కిడ్నీలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కిడ్నీ వ్యాధులు చాలా సందర్భాల్లో ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు లేకుండానే అభివృద్ధి చెందుతాయని, సమస్య తీవ్రత ఎక్కువైన తర్వాతే చాలా మంది గుర్తించే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ముఖ్యంగా షుగర్ మరియు రక్తపోటు ఉన్నవారిలో కిడ్నీ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని చెప్పారు. దీర్ఘకాలంగా షుగర్ లేదా బీపీ నియంత్రణలో లేకపోతే క్రమంగా కిడ్నీల పనితీరు దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే కిడ్నీ రాళ్లు, మూత్ర సంబంధిత సమస్యలు, పురుషుల్లో ప్రోస్టేట్ సమస్యలు కూడా ప్రస్తుతం ఎక్కువగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ సమస్యలను ప్రారంభ దశలో గుర్తిస్తే సరైన చికిత్సతో పెద్ద సమస్యలను నివారించవచ్చన్నారు. తగినంత నీరు తాగడం, షుగర్ మరియు బీపీ నియంత్రణలో ఉంచడం, డాక్టర్ సలహా లేకుండా నొప్పి నివారణ మందులను తరచుగా వాడకపోవడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా కిడ్నీ ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వినుకొండలోని సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## 14 ఏళ్ల బాలికలకు హ్యూమన్ పాపిల్లోమావైరస్ టీకాలు వేయించుకోవాలి

### డాక్టర్ శ్రీనాథ్ ..




**పుల్లల చెరువు మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల కేంద్రంలోని పి హెచ్ సి లో 14 -15 ఏళ్ల బాలికలకు హ్యూమన్ పాపిల్లోమావైరస్ టీకాలు వేయటం జరుగుతుందని డాక్టర్ శ్రీనాథ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 28 న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హ్యూమన్ పాపిల్లోమావైరస్ టీకాను ప్రారంభించారు దీని యొక్క ముఖ్య ఉదేశం భారతదేశంలో మహిళలో గర్భాశయ ముఖ ద్వారం కాన్సర్ అనేది ఎక్కువగా 14-15 సంవత్సరాల ఆడ పిల్లలకు రావటం జరుగుతుంది కావున పుల్లలచెరువు లోని పి హెచ్ సి లో హ్యూమన్ పాపిల్లోమావైరస్ టీకాలు వారంలో నాలుగు రోజులు సోమవారం,మంగళవారం, గు రువారం,శుక్రవారం..

## నీలబాబు,నాగభూషణం కుటుంబాలకు మురళీ కృష్ణంరాజు రూ. 10 వేలు ఆర్థిక సాయం




**ప్రత్తిపాడు, మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత,నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు అండగా నిలుస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు.మండలంలోని ధర్మవరం గ్రామంలో బుధవారం పర్యటించిన ఆయన గ్రామంలో అనారోగ్యం, ప్రమాదాలకు గురైన పలువురిని పరామర్శించి,వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.?ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాపా నీలాబాబు అల్లుడు శివను మురళిరాజు పరామర్శించారు.శివ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎంఎంఆర్ ట్రస్ట్ నుండి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు.అదేవిధంగా,ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న దడాల నాగభూషణం భార్య వరలక్ష్మిని కూడా ఆయన పరామర్శించారు.ఆమె ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని, కుటుంబానికి ధైర్యం చెబుతూ మరో 5 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.అనంతరం మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ "ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలే నా కుటుంబం.ఏ కార్యకర్తకు లేదా సామాన్య ప్రజలకు కష్టం వచ్చినా తక్షణమే స్పందిస్తామని,ఎంఎంఆర్ ట్రస్ట్ ద్వారా అన్ని విధాలా అండగా ఉంటామని" హామీ ఇచ్చారు.?ఈ పర్యటనలో ఆయన వెంట జువ్వల దొరబాబు,బొల్లు నాగేశ్వరరావు,యాళ్ల ఏసుబాబు , జువ్వల ముసలయ్య,రాపా అన్నప్ప,దడాల అప్పారావు,సింగులూరి శేఖర్,అంబటి అప్పాజీ,?కుడుముల శ్రీను,రాపా రాజేష్, యాళ్లనాగేశ్వరరావు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## వంగా గీతా విశ్వనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన తోట నరసింహం,తోట శ్రీ రాంజీ



**కిర్లంపూడి,(అఖండభూమి న్యూస్ మార్చి 11 ):** వంగా సత్యనారాయణ మూర్తి మృతి తీరని లోటని జగ్గంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ మంత్రి తోట నరసింహం,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ అన్నారు.పిఠాపురం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి,మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ బావ గారైన వంగా సత్యనారాయణ మూర్తి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కాకినాడలో జగ్గంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ మంత్రి తోట నరసింహం,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముందుగా ఆయన వారు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఆయన మృతి తీరని లోటని తోట నరసింహం,తోట శ్రీ రాంజీ అన్నారు.ఈ కార్యక్రమంలో గొన్నాల కృష్ణార్జున,వైసిపి నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## సీఎం చంద్రబాబును కలిసిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు..

### అభివృద్ధి పనులపై సీఎం సానుకూలంగా స్పందించారు




**మాచవరంమార్చి 11 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఉండవల్లి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గురజాల నియోజకవర్గంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి తో చర్చించారు దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని యరపతినేని శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. పిడుగురాళ్ల ,మాచవరం, గురజాల, దాచేపల్లి, పట్టణాల్లో పలు అభివృద్ధి పనులు పై రహదారుల విస్తరణ పై యువతకు ఉపాధి అంశాలపై కొత్త డిగ్రీ కాలేజీ ఏర్పాటుపై ముఖ్యమంత్రితో చర్చించారు

## యర్రగొండపాలెం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏర్పాటు ఏకగ్రీవ ఎన్నిక



**యర్రగొండపాలెం మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** ప్రజాశక్తి సీనియర్ జర్నలిస్ట్,దివంగత డాక్టర్ షేక్ వలి సాహెబ్ ప్రోత్సాహంతో యర్రగొండపాలెంలో మొట్టమొదటిగా ఏర్పడిన యర్రగిండపాలెం ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ నెంబర్ 317/2021 నూతన కమిటీ ఏర్పాటు ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు షేక్ బాజీ టీవీ9 అధ్యక్షతన ఏకగ్రీవంగా నిర్వహించారు.యర్రగొండపాలెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పఠాన్ రసూల్ ఖాన్,టివి-5,ప్రధాన కార్యదర్శిగాఉప్పలపాటి చిన్న యేసేబు,అనంతభూమి,కార్యవర్గ గౌరవ అధ్యక్షులుగా షేక్ మాబువలి,99 టివి,సింగారెడ్డి సుబ్బారెడ్డి, బిగ్ టివి,గౌరవ సలహా దారులుగా షేక్ బాజీ,టివి-9,నారు వెంకట నారాయణరెడ్డి,సూర్య,మందా ఆదాం, డి-8టివి,ఉపాధ్యక్షులుగా రామవత్ శంకర్ నాయక్, సాక్షి టివి,డోలు శ్రీకాంత్, హెచ్ఎమ్ టివి,తప్పెట్ల కోటేశ్వరరావు, దిశ,సహాయ కార్యదర్శులుగా గర్నేపూడి కోటేష్ ఆంధ్రప్రభ,సోమేసుల వీరభద్ర,మహా టివి,గుంటి రాము,భారత్ టూడే టివి,క్రమశిక్షణ సంఘం సభ్యులుగా చింతగుంట్ల మల్లికార్జున, ఏబీఎన్,సిద్దేల నాగేష్,జి టివి,కంచి బాల సుబ్రహ్మణ్యం,అమరావతి ప్రభ, మీడియా ఇంచార్జ్ ఆవుల.ఏసుబాబు,ట బిట్టుఊఅఖండ భూమి,కార్యవర్గ సభ్యులుగా షేక్ రవూఫ్,6 టివి,తంగిరాల మధుసూధన రెడ్డి,ఐ న్యూస్,దగ్గుల శివ కృష్ణ రెడ్డి,సుమన్ టివి,షేక్ రషీద్,గంగా న్యూస్,దూళ్ళ బాలు ఐ -9 న్యూస్,షేక్ నాసర్ వలి, ప్రజాశక్తి,ఆలేటి అనీల్ కుమార్,ఉదయ అక్షరం,మారపాకుల చిన్న ఆంజనేయులు,అక్షర సాగరం జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం,నిర్మాణం,ఇళ్ళ స్థలాలు మంజూరుకు,తదితర సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు పఠాన్ రసూల్ ఖాన్ మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి హక్కులను సాధించుకొనేందుకు శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

## ఈ క్రాప్ట్ నమోదు చేసుకున్న రైతుల పేర్ల జాబితా విడుదల. ఏవో రామమ్మ



**మాచవరం మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఈ సంవత్సరం వ్యవసాయ సీజన్లో తాము వేసిన పంట ఈ క్రాప్ నమోదు చేశారని ఈక్రాప్ నమోదు చేసుకున్న రైతుల జాబితాను ఆయా గ్రామ రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేశామని మండల వ్యవసాయ అధికారి రామమ్మ తెలిపారు. జాబితాలో మీరు వేసిన పంట కాకుండా వేరే పంట నమోదైతే ఈనెల 14వ తేదీలోపు దగ్గర్లోని రైతు సేవా కేంద్రాల్లో తిరిగి వేసిన పంటను నమోదు చేసుకోవచ్చని ఆమె సూచించారు అలాగే రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయాలని ఏఓ రామమ్మ కోరారు

## 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల ఏర్పాట్లను పరిశీలించిన మార్కాపురం జిల్లా 10 వ తరగతి పరీక్షల పరిశీలకులు గీత

### బ్రిలియంట్ హైస్కూలు లో ఏర్పాట్ల పై సంతృప్తి



**యర్రగొండపాలెం మార్చి 11 (అఖండ భూమి న్యూస్):** మార్చి 16 సోమవారం నుండి జరగబోవు 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల ఏర్పాట్లను మార్కాపురం జిల్లా 10 వ తరగతి పరీక్షల పరిశీలకురాలు గీత ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖాధికారి ఆంజినేయులు తో కలసి పరిశీలించారు. బుధవారం 10 వ తరగతి పరీక్షలకు నూతనంగా ఎంపికైన బ్రిలియంట్ హైస్కూలు ను పరిశీలించారు.విద్యార్థులు పరీక్షలు వ్రాయు గదులు,బెంచీలు, నీటి సదుపాయం,టాయిలెట్స్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షలు వ్రాయు విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం లో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని అన్నారు.పరీక్షలు ప్రశాంతమైన వాతావరణం లో జరగాలని పరీక్షలు రాయు విద్యార్థుల కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సి.యస్.శ్రీనివాసరావు, డి.ఓ నాగేశ్వరరావు నాయక్ ను ఆదేశించారు. ఆంజినేయులు పరీక్షల నిర్వహణ లో ఎదురైయ్యే ఇబ్బందులను వివరిస్తూ పలు రకాల సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఆంజినేయులు, బ్రిలియంట్ హైస్కూలులో జరుగు 10 వ తరగతి పరీక్షల నిర్వహణ అధికారులైన సి.యస్ శ్రీనివాసరావు, డి.ఓ నాగేశ్వరరావు నాయక్,బ్రిలియంట్ హైస్కూలు డైరెక్టర్ యాసిన్ పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559